మీ ఆత్మీయులలో...స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 02-10-2020 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 21 పేజీలు : 8 వెల : 1 రూపాయి

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో

బాపు మ్యూజియం నిర్మాణం

మ్యూజియంను ప్రారంభించిన సీఎం జగన్

విజయవాడ: రూ.8 కోట్లతో అభివృద్ధి చేసిన బాపు మ్యూజియాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఆయనకు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు స్వాగతం పలికారు. మ్యూజియం వద్ద పింగళి వెంకయ్య విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. అనంతరం విక్టోరియా మహల్‌లోని బాపూజీ చిత్రపటానికి నివాళు లర్పించిన సిఎం వైఎస్ జగన్.. జాతీయ నాయకుల విగ్రహాలను పరిశీలించారు. ఆది మానవ చరిత్రకు సాక్షిగా నిలిచే పురాతన వస్తువులు, శిల్పకళ సంపదతో పాటు ఆధునిక హంగులతో మ్యూజియాన్ని తీర్చిదిద్దారు. 10 లక్షల ఏళ్ల చరిత్రకు సాక్షిగా నిలిచే అరుదైన 1,500 వస్తువులను బాపు మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచారు. ఆది మానవుడి నుంచి 19వ శతాబ్ధపు ఆధునిక మాన వుడు వరకు ఉపయోగించిన వస్తువులు, కళాఖండాలు, వస్త్రాలు, వంట సామగ్రి తదితరాలను భద్రపరిచారు.

మ్యూజియం పర్యాటకంగా అభివృద్ధి

పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్

విజయవాడ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 8 కోట్ల రూపాయలతో విజయవాడలో అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన బాపు మ్యూజియాన్ని నిర్మించడం జరిగిందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. బాపు మ్యూజియం పునఃప్రారంభం రూ.8 కోట్లతో అభివృద్ధి చేసిన బాపు మ్యూజియాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో మ్యూజియన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి పర్యటకంగా కుడా అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. సంస్కృతి, వారసత్వ ఘనతను సృజనాత్మకంగా భావితారాలకు చాటి చెప్పెలా బాపూ మ్యూజియం నిలుస్తోందని చెప్పారు. మ్యూజియంలో ప్రత్యేక ఆకర్షణంగా

తరువాయి 2లో..

దేశంలో నడిచే అవకాశం కూడా లేదా?

తోపులాటలో కిందపడిపోయిన రాహుల్

లఖ్‌నవూ : కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక గాంధీ హాథ్రస్ పర్యటన ఉద్రిక్తతకు దారితీసింది. యూపీలోని హాథ్రస్ ఘటనలో మృతిచెందిన యువతి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న నేతలను యమునా ఎక్స్‌ప్రెస్ వే వద్ద పోలీసులు అడ్డుకున్న పోలీసులు రాహుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అంతకముందు గ్రేటర్ నోయిడా వద్ద వారి వాహనాలను అడ్డుకోవడంతో.. నేతలిద్దరూ దిగి కాలినడకన బయల్దేరారు. ఈ క్రమంలో పోలీసులు, రాహుల్‌కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో రాహుల్ గాంధీ కిందపడిపోయారు. పోలీసుల తీరుపై రాహుల్, ప్రియాంక తీవ్రంగా మండిపడ్డారు. పోలీసులు తనను పక్కకు తోసి లాఠీఛార్జి చేశారంటూ రాహుల్ ఆరోపించారు. ఏ చట్టం ప్రకారం అడ్డుకుంటున్నారో చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఈ దేశంలో నడిచేందుకు కూడా అవకాశం లేదా? అని ప్రశ్నించారు. కేవలం ఆరెస్సెస్, భాజపా నేతలు మాత్రమే రోడ్డుపై నడవాలా? అని నిలదీశారు. తొలుత రాహుల్ హాథ్రస్ వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు సెక్షన్ 188 కింద అరెస్టు చేస్తున్నట్లు ఆయనకు చెప్పారు. ఎపిడమిక్ చట్టం ఉల్లంఘనకు పాల్పడ్డారని, అందుకే అడ్డుకున్నట్లు నోయిడా ఏసీపీ తెలిపారు. ఆయన్ను ముందుకు వెళ్లనీయబోమన్నారు. దీనిపై స్పందించిన రాహుల్.. తానొక్కడినే నడిచి వెళ్తానని, అడ్డుకోవద్దని చెప్పినా పోలీసులు వినలేదన్నారు. అయితే, పోలీసులు రాహుల్‌ను అదుపులోకి తీసుకున్నారు.

ప్రభుత్వం మొద్దునిద్ర వీడే దాకా పోరాటం: ప్రియాంక

ఉన్నావ్ ఘటనలాగే హాథ్రస్ బాధితురాలి తరఫున పోరాటం చేస్తామని ప్రియాంక గాంధీ అన్నారు. యూపీలో మహిళలపై అకృత్యాలు ఆగడంలేదన్నారు. వీటికి అడ్డుకట్ట వేసే బాధ్యతను యూపీ

తరువాయి 2లో..

బాల నేరస్థులతో

మృదువుగా మెలగాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ జువనైల్ జస్టిస్ చట్టం అమలుపై డీజీపీ కార్యాలయంలో ఇవాళ నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వర్క్ షాపులో జూమ్ యాప్ ద్వారా హైకోర్టు చీఫ్ జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరి, న్యాయమూర్తులు విజయలక్ష్మి, గంగారావు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ గౌతమ్ సవాంగ్, సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ వెబినార్ ద్వారా పాల్గొని పిల్లల భద్రత చట్టం అమలు, తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బాల నేరస్థులు పెరగడానికి కారణాలు, వారికి ఎలాంటి కౌన్సిలింగ్ ఇవ్వాలనే అంశాలపై చర్చించేందుకే ఈ వర్క్ షాపు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఒంటరి, సంరక్షణ లేని బాలురు, బాలికలు తారసపడితే ముందుగా పోలీసులకు తెలపాలని డీజీపీ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఒంటరి బాలురు, బాలికల వివరాలను పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఇందుకోసం www.trackthemissingchild.gov.in వెబ్‌సైట్ ద్వారా వారి వివరాలు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ వెబ్‌సైట్ ద్వారా వచ్చిన వివరాలు తప్పి పోయినప్పటికి.. వారి వివరాలతో సరిపోలితే సదరు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని చెప్పారు. ఒంటరి బాలురు, బాలికలను కొట్టడం దుర్భాషలాడటం చేయకూడదని.. పిల్లలు నేరం చేస్తే వారిని స్టేషన్‌లోనే నేరస్థులతో కూర్చోబెట్టకుండా మృదువుగా

తరువాయి 2లో..

ఏపీలో 7లక్షలు దాటిన కరోనా కేసులు

అమరావతి: ఏపీలో కరోనా కేసులు 7లక్షలు దాటాయి. 24 గంటల వ్యవధిలో 71,577 నమూనాలను పరీక్షించగా 6,751 మందికి కొవిడ్ సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 7,00,235కి చేరింది. ఈ మేరకు వైద్యఆరోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసింది. ఒక్కరోజు వ్యవధిలో 41 మంది కరోనాతో చికిత్స పొందుతూ మృతిచెందారు. చిత్తూరు జిల్లాలో 7 మంది, కృష్ణా 6, ప్రకాశం 5, విశాఖపట్నం 5, అనంతపురం 4, తూర్పుగోదావరి 4, గుంటూరు 3, కడప 3, పశ్చిమగోదావరి 2, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాల్లో ఒకరు చొప్పున మరణించారు. దీంతో ఇప్పటి వరకు మృతిచెందిన వారి సంఖ్య 5,869కి చేరింది. 24 గంటల వ్యవధిలో 7,297 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 58,78,135 నమూనాలను పరీక్షించినట్లు ప్రభుత్వం బులెటిన్‌లో పేర్కొంది. ప్రస్తుతం 57,858 యాక్టివ్ కేసులు ఉన్నట్లు తెలిపింది.

అవినీతికి తావు లేకుండా

సేవలను అందిస్తున్నాం

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రారంభించి శుక్రవారంతో ఏడాది పూర్తవుతుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ప్రతి ఇంటి ముందుకు ప్రభుత్వ పాలనను తీసుకువెళ్లాలి అనే ఉద్దేశంతో ఈ సచివాలయ వ్యవస్థ ప్రారంభించడం జరిగింది అని పేర్కొన్నారు. గురువారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ, 'అవినీతికి తావు లేకుండా 543 సేవలను ఈ రోజు గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్నాం. అవినీతి

తరువాయి 2లో..

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యత్వానికి

గల్లా అరుణకుమారి రాజీనామా

చిత్తూరు : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు సొంత జిల్లాలో ఊహించని షాక్ తగిలింది. పార్టీ సీనియర్ మహిళా నేత, మాజీమంత్రి గల్లా అరుణకుమారి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ఆమె గురువారం ప్రకటించారు.

కాగా తెలుగుదేశం పార్టీ కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తున్న తరుణంలో గల్లా అరుణ కుమారి రాజీనామా చేయడం పార్టీలో చర్చనీయాంశమైంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

2 అక్టోబరు

జాతి రత్నాలైన
మహాత్మా గాంధీ &
లాల్ బహదూర్ శాస్త్రి
జయంతి సందర్భంగా
దేశం వారికి నివాళులు అర్పిస్తోంది

మన ప్రతి చర్య సమాజంలోని పేద, నిమ్న వర్గాలకు మేలు చేకూర్చేలా ఉండాలని గౌరవ బాపూజీ జీవితం గుర్తు చేస్తుంది. అలాగే, మనము వినయం, నిరాడంబరతతో ఉండాలని శాస్త్రి జీ జీవితం చెప్తోంది.
- నరేంద్ర మోదీ

మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రిపై క్విజ్ లో పాల్గొనడానికి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయండి

DAVP 22201/13/0021/2021

15 వరకు ఆర్.బి.కెల్లో రిజిస్ట్రేషన్లు

సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్

VOTE
VOTE
VOTE
oVote

శ్రీకాకుళం : జిల్లాలోని రైతులందరూ రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జె.సి వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ప్రతీ పంటను రైతు భరోసా కేంద్రాల (ఆర్.బి.కె) ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ రైతు తమ సమీప రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అక్టోబర్ 1 నుండి ప్రారంభమైందని, ఈ నెల 15 వరకు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేసారు. కావున ప్రతీ మండల వ్యవసాయ అధికారి గ్రామ వ్యవసాయ అధికారులతో కలిసి రోజుకు రెండు ఆర్.బి.కెల పరిధిలోని రైతులకు రిజిస్ట్రేషన్లపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ మండల వ్యవసాయ అధికారికి ఆర్.బి.కెల వివరాలు, ప్రస్తుతం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల వివరాలను ఇప్పటికే అందించడం జరిగిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి నుండే పంట కొనుగోళ్లు ఉంటాయనే విషయాన్ని రైతులకు వివరించాలని చెప్పారు. జిల్లాలోని లావేరు, జి.సిగడాం, రణస్థలం మండలాల్లోని 13వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు వేసారని, సుమారు 50వేల మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి వచ్చే అవకాశముందని చెప్పారు. మొక్కజొన్న కొనుగోళ్లను కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారానే చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు.రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయితే షెడ్యూలు ప్రకారం కొనుగోళ్లు చేపట్టడం జరుగుతుందని జె.సి వివరించారు. అనంతరం ఇ-క్రాప్ బుకింగ్ గురించి మాట్లాడుతూ జిల్లాలో ఇ-క్రాప్ బుకింగ్ సాధ్యమైనంత మేర అయిందని, ఇందుకు కృషిచేసిన వ్యవసాయ అధికారులను జె.సి అభినం దించారు. సాంకేతికపరమైన అంశాలతో ఇంకా జిల్లాలో 4 వేల ఎకరాల వరకు ఇ-క్రాప్ జరగవలసి ఉందని, వాటిని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయాలన్నారు. ఇ-క్రాప్ తోనే రైతు భరోసా, క్రాప్ ఇన్సూరెన్స్ వంటి అంశాలు ముడిపడి ఉన్నాయని, కావున రైతులు ఇ-క్రాప్ చేసుకునేలా చూడాలని జె.సి వివరించారు. జిల్లాలో 14 మండలాల్లో సాదారణ స్థాయి కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, గడిచిన మూడు మాసాలుగా ఇదేపరిస్థితి ఉందన్నారు. దీనిపై వ్యవసాయ అధికారులు అధ్యయనం చేసి, ఆ మండలాల్లో పంటలు నష్టపోకుండా ఉండేందుకు అవసరమైన అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్, ఉప సంచాలకులు రాబర్ట్ పాల్, సహాయ సంచాలకులు తిరుమలరావు, రాజగోపాల్, వెంకటరావు, రవిప్రకాశ్, మధు, భ్రమరాంబ, రవీంద్రభారతి, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

శ్రీరామాంజనేయ
భవన నిర్మాణ కార్మికుల సంఘం
ఎ.ఐ.టి.యు.సి. అనుబంధ సంస్థ.
మర్రిపాలెం, విశాఖపట్నం

కంచరపాలెం : భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని శ్రీరామాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యములో సంఘ సభ్యులు మర్రిపాలెం భవన నిర్మాణ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం గురువారం చేపట్టారు . ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కోనా కృష్ణారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వ అవసరాలకు మళ్లించి నందున కార్మికులు అంతా ఆ ప్రభుత్వాన్ని విస్మరించారని పేర్కొన్నారు ప్రస్తుతం అధికారులున్న జగన్ ప్రభుత్వం సంక్షేమ బోర్డులో ఉన్న రూ 450 కోట్ల రూపాయలు లూటీ చేయడమే కాకుండా సంక్షేమ బోర్డు ద్వారా ఇప్పటివరకు కార్మికులు పొందుతున్న సదుపాయాలన్నింటినీ ఆపివేయమని ఆదేశాలు జారీ చేయడం అన్యాయమన్నారు .సుప్రీం కోర్టు తీర్పును ప్రామాణికంగా జగన్ ప్రభుత్వం తీసుకుని భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు .ఈ మేరకు తదనంతరము నిరసన అనంతరం అక్కయ్యపాలెం లేబర్ ఆఫీసు వద్ద జరుగు ధర్నాలో పెద్దఎత్తున భవననిర్మాణ కార్మికులు పాల్గొన్నారు .కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కాళ్ల ఆదిబాబు ,కోశాధికారి సీరపు లక్ష్మణరెడ్డి, సహాయ కార్యదర్శి ఈటి శ్రీను ,సభ్యులు బి తవిటినాయుడు, శ్రీరాములు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని

వృద్ధునికి గాయాలు

కంచరపాలెం : బి.ఆర్ .టి.ఎస్ వద్ద ద్విచక్ర వాహనం ఢీ కుని వృద్ధునికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి .కంచరపాలెం తుమ్మడిపాలెం ప్రాంతానికి చెందిన కే.సూర్యనారాయణ (61) సమీప ప్రాంతల్లో తోపుడు బండిపై పల్లీల వ్యాపారం నిర్వహిస్తూ వుంటాడు. ఈక్రమంలో గురు వారం సాయంత్రం 5 గంట సమయంలో పల్లీలు విక్రయించేందుకు కంచరపాలెం బి.ఆర్ .టి.ఎస్ రహదారి మీదుగా వెళు న్నాడు. అదేసమయంలో ఐ.టి.ఐ కూడలి నుండి కంచరపాలెం వైపుగా ద్విచక్ర వాహనం పై వెళు న్న యువకుడు జి.హెూమ్ ప్రకాష్ (25) తోపుడు బండి ని బలంగా ఢీ కున్నాడు. ప్రమాదంలో సూర్యనా రాయణ రెండు కాళ్ళకి తీవ్ర గాయ లయ్యాయి. ద్విచక్ర వాహనం నడుపుతున్న హెూమ్ ప్రకాష్ కు స్వల్ప గాయలయ్యాయి. విషయం తెలుసుకున్న కంచరపాలెం ఎస్ .ఐ శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదంలో గాయపడ్డ ఇరువురిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి స్థానికుల వద్ద వివరాలు సేకరించారు.

బీజేపీ లో పలువురు చేరిక

భీమునిపట్నం : విశాఖ బీజేపీ నగర కార్యాలయంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర సమక్షంలో బీజేపీ 1వ వార్డు అధ్యక్షుడు అయినాడ మాధవ, వార్డు కోఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు, బీజేపీ విశాఖ నగర కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై జీవీఎంసీ 1వ వార్డు నుంచి 20 మంది నాయకులు బీజేపీ లో చేరారు. చేరిన వారిలో మంగళగిరి ఈశ్వరిభాయి, బోని పైడిరాజు, మట్టా రామ మూర్తి తదితరులు ఉన్నారు. ఈ సందర్బంగా మేడపాటి రవీంద్ర మాట్లాడుతూ పార్టీని పోలింగ్ బూత్ స్థాయిలో బలోపేతం చేసి, మోడీ చేపడుతున్న పథకాలను వార్డులలో అందరికీ వివరించాలని చెప్పారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో

కార్మిక కుటుంబాలు నిరసన ర్యాలీ

భీమునిపట్నం :అసత్య ప్రచారాలు ఆపండి బొబ్బిలి ఒప్పందంపై సిఐటియు సంతకాలు ఉంటే చూపిం చాలని నాలుగు కార్మిక సంఘాలు తప్పుడు ప్రచారాన్ని ఖండించాలని కార్మికులకు చట్టప్రకారం ఏడున్నర లక్షలు చెల్లించాలని స్థానిక సీఐటీయూ ఆఫీసు నుండి తగరపువలస అంబేద్కర్ జంక్షన్ వరకు కార్మికులు కార్మిక కుటుంబాలు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ చట్ట ప్రకారంగా ఏడున్నర లక్షలు కార్మికులకి తేలేక తమ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మూర్తి మండిపడ్డారు బొబ్బిలి ఒప్పందం టి సి ఐ టి వారు చేసి ఉంటే సంతకాలు పెట్టిన అగ్రిమెంట్లు బయటపెట్టాలని అంతేగాని తప్పుడు ఆరోపణలు చేస్తే చిట్టివలస జూట్ మిల్లు కార్మికుల అంత అమాయకులు కారని అన్నారు.సి ఐ టి యు పోరాట ఫలితంగా వెనక్కి తగ్గి తిరిగి బ్యాలెన్స్ షీట్లు యధావిధిగా సరి చేయడం ఇది ఇది సిఐటియు పోరాట ఫలితమేనని కార్మికుల ఇది గుర్తించాలని అని అన్నారు అప్రెంటిస్ కార్మికుల్ని సిఐటియు కు దూరం చేయాలని మీరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అందరికీ అర్థం అవుతుందని ఇలాంటి ఆరోపణలు వెంటనే మానుకోవాలని ఆయన హెచ్చరించారు. పేమెంట్ ఆఫ్ వేజెస్ చట్టప్రకారం ప్రతి కార్మికుడికి ఏడున్నర లక్షలు చెల్లించాలని,బదిలీ కార్మికులకు పోయిన సర్వీస్ కాలాన్ని లెక్క కట్టి నష్టపరిహారం చెల్లించాలని, రిటైర్మెంట్ కార్మికులకు గ్రాట్యుటీ వడ్డీతో సహా చెల్లించాలని, ఒక్కొక్క అప్రెంటిస్ కి మూడు లక్షలు చెల్లించాలని, చిట్టివలస జూట్ మిల్ క్వార్టర్స్ 15 సంవత్సరాలు పైబడిన వారికి వారు నివాసం కోటర్స్ ని వారికే కేటాయించాలని లేకపోతే మేనేజ్మెంట్ స్థలంలో రెండు సెంట్లు స్థలం కేటాయించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. చిట్టివలస జూట్ మిల్లు మిల్లు కార్మికుల కోసం అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా నికరంగా నిస్వార్థంగా పోరాటం చేసిన వారు ఒక సి ఐ టి యు వారేనని ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మా నుకోవలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రవ్వ నర్సింగ రావు, వైస్ ప్రెసిడెంట్ వైస్ అప్పలనాయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ సూరిబాబు దామోదరం బాబాజీ , రాము చింతపల్లి అప్పయ్యమ్మ ఎస్ లక్ష్మి చల్ల పైడితల్లి కార్మికుల వాడ మహిళలు పాల్గొన్నారు.

జోన్-4 జోనల్ కార్యాలయం నందు బహిరంగ వేలం

విశాఖపట్నం :-మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, జోన్-4 పరిధిలో గల 31 నుండి 49 (కొత్త వార్డు 40 నుండి 63) వార్డులకు సంబందించి ఖాళీగా ఉన్న షాప్ రూములు/ కళ్యాణ మండపములు/ రోడ్ సైడ్ మార్కెట్లకు తేది: 09-10-2020న ఉదయం 11.00లకు జోన్- 4 జోనల్ కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడునని తెలియజేయడమైనది. ఆశక్తి ఉన్నవారు బహిరంగ వేలంపాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనదని నాల్గవ జోనల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి సమాచారం కొరకు జోన్-4, జ్ఞానాపురం, జివిఎంసి కార్యాలయం నందు ఆఫీసు పనిదినములలో సంప్రదించగలరని జోనల్ కమిషనర్ పి. సింహాచలం తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

బాల నేరస్థులతో మృదువుగా మెలగాలి

వ్యవహరించాలని డీజీపీ పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరి మాట్లాడుతూ.. పిల్లలు దేశ భవిష్యత్తుకు ముఖ్యమైన మూలధనం అన్నారు. వారి గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, ఏపీజె అబ్దుల్ కలామ్ కూడా అనాథ పిల్లల భవిష్యత్తు గురించి మాట్లాడారని గుర్తు చేశారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ అనాథ పిల్లల భవితవ్యంపై దృష్టి సారించాలని, జువనైల్ జస్టిస్ ప్రకారం నేరం ఆరోపించబడిన పిల్లలు, పట్టించుకొనే వారు లేని పిల్లలుగా వర్గీకరించారని తెలిపారు. అందరూ కూడా పిల్లల భవిష్యత్తు విషయంలో ఒక బాధ్యత కలిగి ఉండాలని, నేరం ఆరోపించబడిన పిల్లలు నేరస్థులు కాదని ఆయన అన్నారు. వాళ్లు బాధితులని, నేరం ఆరోపించబడిన పిల్లలతో మృదువుగా ప్రవర్తించాలని చెప్పారు. అనాథ పిల్లల మానసిక స్థితిగతులను అర్థం చేసుకుని వారితో మెలగాలని, వారి దత్తత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అనాథ పిల్లలకు పునరావాస కల్పన చాలా జాగ్రత్తగా చేయాలని, ప్రభుత్వాలు ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీలు ఏర్పాటు చేసి పిల్లలకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. వారికి కుటుంబ వాతావరణం కల్పించాలని, ఓల్డేజ్ హెూమ్ల దగ్గరలో జువనైల్ హెూంలు కూడా ఉండాలని చెప్పారు. లీగల్ క్లియరెన్స్ విషయంలో సీడబ్ల్యూసీల విధానాలలో ఇంకా మార్పులు రావాలని, సీడబ్ల్యూసీ, ఆరాలలో ఉన్న ఇబ్బందులతో దత్తత చేయడం ఆలస్యం అవుతోందన్నారు. బాధ్యులందరూ కూడా పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని చీఫ్ జస్టిస్ పేర్కొన్నారు.

దేశంలో నడిచే అవకాశం కూడా లేదా?

సీఎం తీసుకోవాలన్నారు. యువతి అంత్యక్రియల విషయంలో పోలీసులు అనుసరించిన తీరుపై విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. మహిళల రక్షణలో యోగి సర్కార్ మొద్దు నిద్రవీడే దాకా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. హథ్రాస్ ఘటన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

అవినీతికి తావు లేకుండా సేవలను అందిస్తున్నాం

రహిత పాలనను ఈ ప్రభుత్వం అందిస్తోంది. సచివాలయ పనితీరుని మన దేశ ప్రధాని నరేం?ద్రమోదీ అభినందించారు. కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ కూడా ప్రత్యేకంగా మన సచివాలయ వ్యవస్థని అభినందించారు.

యూపీఎస్సీ ట్రైనింగ్ సెంటర్ లో ఒక పాఠ్యాంశంగా మన సచివాలయ వ్యవస్థని చేర్చారు. 61,65,000ల మందికి పెన్షన్లు గత నెల వరకు ఇస్తున్నాం. 34,907 మందిని గత నెల కొత్తగా పెన్షన్ ఇచ్చే జాబితాలో చేర్చాం. గత ప్రభుత్వం లాగా కాకుండా మా ప్రభుత్వంలో ఈ పెన్షన్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. 1,26,200 మంది ఇప్పటి వరకు గ్రామ సచివాలయల్లో పనిచేస్తున్నారు. 4 లక్షల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిది. రేపు గ్రామ సచివాలయ ఉద్యోగులను అభినందించేందుకు సాయంత్రం 7 గంటలకు అందరూ ఇంటి బయటకు వచ్చి చప్పట్లు కొట్టి అభినందించాలని కోరుతున్నాను. ఎప్పుడో 11 ఏళ్ల క్రితం సస్పెండ్ అయిన జడ్జ్ ద్వారా దళితులలో లబ్ది పొందాలి అని చంద్రబాబు చూస్తున్నారు' అని అన్నారు.

మ్యూజియం పర్యాటకంగా అభివృద్ధి

డిజిటల్ వాల్ ప్యానల్ ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తుందన్నారు.

ఆది మానవ చరిత్రకు సాక్షిగా నిలిచే పురాతన వస్తువులు, శిల్పకళ సంపదతో పాటు ఆధునిక హంగులతో మ్యూజియాన్ని తీర్చిదిద్దామని చెప్పారు. 10 లక్షల ఏళ్ల చరిత్రకు సాక్షిగా నిలిచే అరుదైన 1,500 వస్తువులను బాపు మ్యూజియంలో ప్రదర్శనకు వుంచి..ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఆది మానవుడి నుంచి 19వ శతాబ్ధపు ఆధునిక మాన వుడు వరకు ఉపయోగించిన వస్తువులు, కళాఖండాలు, వస్త్రాలు, వంట సామగ్రి తదితరాలను భద్రపరిచారని తెలిపారు. ఈ మ్యూజియంలో బుద్ధ , జైన గ్యాలరీ, హిందు శిల్ప కళా గ్యాలరీ, నాణెములు, టెక్స్ టైల్ గ్యాలరీ, మద్య యుగపు కళా దృక్పదముల గ్యాలరీ, ఆయుధములు మరియు కవచముల గ్యాలరీలు వున్నాయన్నారు.

తొలి చారిత్రక యుగ గ్యాలరీలో 10 లక్షల సంవత్సరా ల కిందటి నుంచి క్రీ.శ 2వ శతాబ్ధం వరకు ఉన్న పురాతన వస్తువులను ప్రదర్శనకు పెట్టారు. వీటిలో ఆది మానవులు ఉపయోగించిన రాతి పని ముట్లు, 12 కాళ్ల మట్టి శవపేటిక, మట్టి బొమ్మలు, కుండ పెంకులు, సున్నపు ప్రతిమలు, పూసలు, ఫలకాలు అత్యంత అరుదైనవి. , బుద్ధ జైన గ్యాలరీలో బౌద్ధ, జైన రాతి, కాంస్య ప్రతిమలను ప్రదర్శనకు పెట్టారు. , హిందూ శిల్ప కళా గ్యాలరీలో హిందూ దేవతల రాతి, కాంస్య ప్రతిమలు ఉంచారు. నాణేలు శాసనాల గ్యాలరీలో క్రీ.శ 6వ శతాబ్ధం నుంచి ఉపయోగించిన వివిధ రాజ వంశాల సీసపు, రాగి, ఇత్తడి, వెండి, బంగారు నాణేలను ప్రదర్శనకు పెట్టారు. టెక్స్టైల్ గ్యాలరీ క్రీ.శ 18-19వ శతాబ్ధాలకు చెందినది. అసఫ్ జాహీల కాలం నాటి సంప్రదాయ వస్త్రాలను పెట్టారు. మధ్య యుగపు గ్యాలరీలో అజంతా, చుగ్తాయ్, డెక్కన్, రాజస్థానీ, ఆధునిక చిత్ర లేఖనాలు, అప్పటి రాజ వంశాలకు చెందిన వారు ఉపయోగించిన బిద్రి, పింగాణి పాత్రలుంచారు. ఆయుధాలు, కవచాల గ్యాలరీలో బాణాలు, విల్లంబులు, బాకులు, కత్తులు, డాళ్లు, రక్షణ కవచాలు, తుపాకులు, పిస్టల్స్, రివాల్వర్లు, ఫిరంగులను ప్రదర్శనకు పెట్టారు.

ఈ కార్యక్రమంలో పర్యటక శాఖ ప్రేత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ్, పురావస్తు శాలల శాఖ కమిషనర్ వాణి మోహన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మాతృ మరణాలు నివారించండి

జిల్లా జాయింట్ కలెక్టర్-2 పి. అరుణ్ బాబు

విశాఖపట్నం : మాతృ మరణాలు జరగకూడదని జిల్లా జాయింట్ కలెక్టర్-2 పి. అరుణ్ బాబు వైద్యులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో మాతృ మరణాలపై ఆయన సమీక్షించారు. ప్రసవాలకు ముందు కాని, తరువాత కాని మాతృ మరణాలు జరగకూడదన్నారు. ఈ యేడాది ఏప్రిల్ నెల నుండి ఆగష్టు నెల వరకు ఎంత మంది మరణించారని, మరణాలకు గల కారణాలను వైద్యులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇక మీదట మాతృ మరణాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి తెలిపారు. ముందుగానే గర్భిణీలకు కౌన్సిలింగ్ చేసి ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో వైద్యులు తెలియజేయాని సూచించారు. గర్భిణీలకు ఏ ఇబ్బంది వచ్చినా వైద్యులను సంప్రదించే విధంగా తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి. సూర్యనారాయణ, ఐసిడిఎస్ పి.డి. సీతామహాలక్ష్మి, కెజిహెచ్ నుండి డా. టి. నాగమణి, డా. బి. శ్రీనివాసరావు, అరుణ శుభశ్రీ, విక్టోరియా ఆసుపత్రి నుండి హేమలత దేవి, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 20 నుంచి తుంగభద్ర పుష్కరాలు

అమరావతి: తుంగభద్ర పుష్కరాలను నవంబర్ 20 నుంచి డిసెంబర్ 1 దాకా ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, అనిల్కుమార్ యాదవ్, గుమ్మనూరు జయరాం దిశానిర్దేశం చేశారు. విజయవాడలో 18 శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కరోనా నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పుష్కరాలకు వచ్చే యాత్రికులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మంత్రులు ఏం చెప్పారంటే..

%బ% పాత పుష్కర ఘాట్లకు అవసరమైన ప్రాంతాల్లో మరమ్మతులు చేయాలి. కొత్తగా నిర్మించే పుష్కర ఘాట్లను నాణ్యంగా, వేగంగా పూర్తి చేయాలి. భవిష్యత్లో వాటిని ఉపయోగించుకునేలా ఘాట్ల నిర్మాణాన్ని చేపట్టాలి. పుష్కర ఘాట్ల పనులు నవంబర్ 1లోగా పూర్తి కావాలి.

డెల్లాయిట్‌కు 13 మంది గీతం విద్యార్థుల ఎంపిక

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తూ ఆఖరి ఏడాది లోకి ప్రవేసించిన విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు ప్రారంభం అయ్యాయి. మొదటి విడతగా ప్రముఖ కంపెనీ డెల్లాయిట్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 13 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు లభించినట్లు గీతం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ డైరక్టర్ గురుమూర్తి గంగాధరన్ గురువారం తెలిపారు. డెల్లాయిట్‌కు ఎంపికైన విద్యార్థులకు రూ. 7.6 లక్షల వార్షిక వేతనం లభించనున్నదని ఆయన వెల్లడించారు. విద్యార్థులను ఆన్‌లైన పరీక్ష, గ్రూఫ్ డిష్కసన్, వ్యక్తిగత ఇంటర్వ్యూ, హెచ్‌ఆర్.రౌండ్ ద్వారా సంస్థ ఎంపిక చేసుకుందన్నారు. అలాగే డెల్లాయిట్ కంపెనీ ఈ ఏడాది జాతీయ స్థాయిలో నిర్వహించిన సైబర్ ముప్పుం పోటీలలో ముగ్గురు గీతం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఉద్యోగాలు సాధించారని ఆయన తెలిపారు. కరోన వైరస్ కారణంగా ఇంటి వద్ద ఉంటూ ఆన్‌లైన్ తరగతులకు పరిమితమైన విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ప్రాంగణ నియామకాలను నిర్వహిస్తు ప్రముఖ కంపెనీలు విద్యార్థులకు తమ భవిష్యత్తుపై ఆశలు చిగు రింప చేశాయి. ప్రముఖ ఐటి సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) విద్యార్థులకు జాతీయ స్థాయిలో టిసిఎస్ డిజిటల్ పేరిట ఉద్యోగ అర్హత పరీక్షను కొద్దిరోజుల క్రిందట నిర్వహించిగా, మరికొన్ని ఐటి దిగ్గజాలు ఎక్సెంచ్యూర్, మైండ్‌ట్రీ, సేల్సఫోర్సు, హేక్సావేర్, యూనిసిస్‌లు ప్రాంగణ నియామకాలకు ప్రాదమిక పరీక్షలు పూర్తి చేశాయి.

ఆఖరి ఏడాది ఇంజనీరింగ్ తరగతలకు హాజరవుతున్న విద్యార్థులకు ఇంటి నుంచే ఈ ఉద్యోగ పరీక్షలకు హాజరయ్యేలా శిక్షణ ఇచ్చినట్లు గీతం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ డైరక్టర్ గురుమూర్తి గంగాధరన్ తెలిపారు. మరికొన్ని సంస్థలు గీతం విద్యార్థులకు ఆన్‌లైన్‌లోనే ప్రాంగణ నియామకాలు జరపడానికి ఆసక్తి కనబరిచాయని ఆయన పేర్కొన్నారు.

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛంద రక్తదాన శిబిరం'

రక్త దానశిబిరం లో పాల్గొన్న దృశ్యం

ములగాడ : కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో " స్వచ్ఛంద రక్తదాన శిబిరం" నిర్వహించారు. కోరమాండల్ ఫెర్టిలైజర్స్ కర్మాగారం పరిసరాల్లో గల సి.ఆర్.సి ఆవరణలో గురువారం ఉదయం 8.30గం. నుండి సాయంత్రం 4.30 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సంస్థ యాజమాన్య ప్రతినిధులు సీనియర్ అసోసియేట్ వైఎస్ ప్రెసిడెంట్ జ్ఞాన సుందరం, సీనియర్ జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ రంగ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ బ్లడ్ బ్యాంక్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు, యాజమాన్య సిబ్బంది, ఒప్పంద కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరం ద్వారా 110 మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్య ప్రతినిధులు సీనియర్ అసోసియేట్ వైఎస్ ప్రెసిడెంట్ జ్ఞాన సుందరం, సీనియర్ జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ రంగ కుమార్ మాట్లాడుతూ...

రక్తదాన శిబిరాలలో అపోహలను వీడి స్వచ్ఛంధంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ముఖ్యంగా యువత పాల్గొనాలని కోరారు. రక్త దానంతో ఎంతోమందికి ప్రాణ దానం చెయ్యొచ్చునని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సి.హెచ్.నరసింగరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎమ్.బాషా, ఎ.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దకు యాప్ పై శిక్షణ

వైయస్.ఆర్ ఆస
పు సంఘాల అక్క చెల్లెమ్మలకు బా
.20 కోట్లు | 87.74 లక్షల ల

అచ్యుతాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో అమలు చేయాలని ఎమ్‌డి ఎమ్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డి మన్మధరావు అన్నారు. గురువారం మండల కార్యాలయంలో ఎమ్ ఈ ఓ సిఆర్ కె దేవరాయల్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న గోరుముద్ద, పారిశుధ్యం నిర్వహణ పై ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐఎమ్ఎమ్ఎస్ యాప్ పై శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఐఎమ్ఎమ్ఎస్ యాప్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో జగనన్న గోరుముద్ద , పారిశుధ్యం నిర్వహణ పై ఐదు దశలలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందని ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విలేజ్ అర్గనైజేషన్ వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ లో గల పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను పరిధిలో బక్కన్నపాలెం 11కెవి పీడర్ సంబంధించిన ఫీడర్‌పై లైన్ నిర్వహణ పనులు చేపట్టడానికి కారణంగా ఈ రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎపిహెచ్‌బి కాలనీ, స్టేడియం ఏరియా, బాబా నగర్,సాంకేతిక కాలేజీ ఏరియా, కార్ షెడ్ జంక్షన్, సీతారామరాజు లేఅవుట్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏరియా తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజనల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరఫరా నిలిపి చేయనున్నట్లు, వినియోగదారులు సహకరించవలసినిదిగాఅసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

భీమిలి మండల విఆర్వోలు తహశీల్ధార్ వెంకట ఈశ్వరరావు కి వినతిపత్రం

భీమునిపట్నం : భీమిలిమండల విఆర్వోలు మండల తాసిల్దార్ ఆఫీస్ లోధర్నా మరియు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల విఆర్వోలు గ్రేడ్ వన్ గ్రేడ్ పాల్గొని 11 నుంచి ఒంటి గంట వరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం వారి యొక్క డిమాండ్లపై తాసిల్దార్ వెంకట ఈశ్వరరావు కి వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రంలో అర్హులైన విఆర్‌ఓ లకు పదోన్నతులు కలిప్పించాలని, సచివా లయంలో బయో మెట్రిక్ రద్దు చేయాలని, గ్రేడ్ వన్ వి ఆర్వోలు చనిపోతే వారి యొక్క కుటుంబ సభ్యులకు విఆర్ఓ గా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోతిన వెంకట అప్పారావు, మండల అధ్యక్షుడు మంత్రి ప్రగడ వీర్రాజు, కార్యదర్శి జి.అప్పలరాజు, విఅర్ఓలు కాగుపాటి శ్రీనివాసరావు, అనూషా, డి టీ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి, నగర అభివృద్ధికి ఎంపీ సత్యనారాయణ ఎంతగానో కృషి చేస్తున్నారు : విల్లూరి భాస్కరరావు

ఎం.వి.వి.సత్యనారాయణను 'గజమాల' శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించిన వైసీపీ నగర ఎక్స్ యూత్ ప్రెసిడెంట్ 'విల్లూరి'భాస్కరరావు

విశాఖపట్నం : పార్లమెంట్ ఐటీ వింగ్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణను వైసీపీ నగర ఎక్స్ యూత్ ప్రెసిడెంట్ 'విల్లూరి'భాస్కరరావు 'గజమాల' శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఆయనకు అభినందనలు తెలియజేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం, విశాఖ నగర అభివృద్ధికి ఎంపీ ఎంతగానో శ్రమిస్తున్నారని కొనియాడారు. ఐటి అభివృద్ధిలో ఆయన ముఖ్య భూమికను పోషిస్తారని శ్లాఘించారు. నిరుపేద కుటుంబాలు కరోనా బారిన పడకుండా రక్షించేందుకు ఎంపీ చేతుల మీదుగా 10 వేల మాస్కులు విడుదల చేశారు.. ఆయన చేతుల మీదుగా పేద ప్రజలకు మాస్కులు పంపిణీ చేశారు. 35వ వార్డులో ప్రతీ ఇంటికి వెళ్లి మాస్కులు అందజేయడం జరుగుతుందని విల్లూరి భాస్కర రావు తెలిపారు. పేదల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న..ఎంపి ఎంవివి జన్మ దినోత్సవ వేడుకల్లో భాగంగా 35 వ వార్డులో భారీగా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్లకు యూనిఫాంలు, పేదలకు నూతన వస్త్రాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధర్మశ్రీ చేతుల మీదుగా వైఎస్ఆర్ జలకళ వాహనం ప్రారంభం

YSR జలకళ
వైయస్ఆర్ జలకళ
ధర్మశ్రీ

చోడవరంలో వైయస్సార్ జలకళ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : రైతుల సాగు నీటి కష్టాలను ఇచ్చేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన వైయస్సార్ జలకళ వాహనాన్ని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గురువారం ప్రారంభించారు. కొత్తూరు జంక్షన్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జెండా ఊపి జలకళ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన చాలాచోట్ల వంటలు దెబ్బతింటున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులకు సాగునీటి కష్టాలు తీర్చేందుకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ జలకళ వాహనం అందుబాటులోకి తేవడం జరిగిం దన్నారు. అర్హత కలిగిన రైతులు గ్రామ సచివాలయం, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా బోర్ వేయడం జరుగుతుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, శరగడం సిమ్మి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ రావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, మారిశెట్టి శ్రీకాంత్, ఒరుగంటి నెహ్రూ, బొడ్డేడ సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు చిట్టి నాగ దుర్గ గోవిందా, ఎం సోమినాయుడు, శరగడం నాగేశ్వరరావు, తనకల తాతం నాయుడు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య కళాశాల నిర్మాణానికి నేడు శంకుస్థాపన

పాడేరు, : పాడేరులో వైద్య కళాశాల నిర్మాణానికి అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వైద్య కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 450 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. మూడేళ్లలో వైద్య కళాశాల పూర్తి చేయాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. సీఎం ఆదేశానుసారం 2వ తేదీన76, 480 ఎకరాల భూమి పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు చెప్పారు.

జ్యూట్ మిల్ కార్మికులు సిఐటీయు మాటలను నమ్మే పరిస్థితి లో లేరు

భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ ఐక్యకార్యాచరణ కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈసమావేశంలో కాకర్లపూడి వరహలరాజు మాట్లాడుతూ సీ ఐ టియు తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం చాలా చేస్తున్నారని అన్నారు. వెస్ట్ బెంగాల్ లో కాని ఏపీలో కాని ఇంత మంచి అగ్రిమెంట్ జరిగిందా అని అన్నారు.

కార్మికుల్నీ తప్పుడు దోవ పట్టించడానికి యంత్రాలు కదలనివ్వం అని తప్పుడు ప్రచారం బయటకు పంపిస్తున్నారు అన్నారు. యంత్రాలు కాదు స్క్రాబ్ ని తీసుకువెళ్లడం కూడా అగ్రిమెంట్ లో అంశమేనని సీ ఐ టీ యు అడ్డుకుంటే మా ఐక్యకార్యాచరణ కమిటీ ప్రతిఘటిస్తుంది అన్నారు. దల్లి అప్పలరెడ్డి మాట్లాడుతూ అగ్రిమెంట్ సరి అయింది, లేదో దరఖాస్తు లు తీసుకోవడానికి వచ్చే కార్మికులే అన్నారు. కొండపు ఈశ్వరరావు,నరవ రామారావు మాట్లాడుతూ ఈ రోజుకి 755 అపిలికేషన్కి నోటీస్ బోర్డు వేస్తే 510.మంది కార్మికులు తమ సమ్మతం తెలుపుతూ సంతకాలు చేసి ఇచ్చార నీ వారికి నిన్నటనుండి బ్యాంక్ అకౌంట్లో డబ్బులు పడుతున్నాయి అన్నారు.

కార్మికులు సీ ఐ టి యు మాటలు నమ్మే పరిస్థితి లో లేరన్నారు. కార్మికులకు, పూర్తి గా న్యాయం చేస్తున్న మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి ధన్యవాదాలు అని ఐక్య కార్యాచరణ కమిటీ తెలిపారు.

వృద్ధ్యాపంలో ఆదరణ అవసరం

మురళీనగర్ రెసిడెంట్స్ అసోసియేషన్
మురళీనగర్, విశాఖపట్నం-7

కంచరపాలెం : వృద్ధ్యాపంలో ఉన్న వారిని బాద్యతగా బావించి ఆదరించాలని టీడీపీ 50 వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి సనపల వరప్రసాద్ అన్నారు .ఈమేరకు మహిళా వాకర్స్ క్లబ్ రెసిడెన్షియల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్దుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం మాధవధార ప్రాధమిక పాఠశాల సమీపంలో వృద్దులకు ,దుప్పట్లు, తువ్వాళ్ళు ,బియ్య, పళ్ళు స్టీలు కంచాలు,మాస్కు లు,సి విటమిన్ బిల్లలు, పండ్లు, పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ 50 వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి సనపల వరప్రసాద్ విశిష్ట అతిథిలుగా చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ రాష్ట్ర అధ్యక్షులు గొండు సీతారాం ,ప్రముఖ వైద్యులు సైక్రియాటిస్ట్ కె జగ్గారావు హాజరయ్యారు .ఈ సందర్భంగా వారి ఇరువురి చేతుల మీదుగా వృద్ధులకు పేదలకు సామగ్రి పంపిణీ చేసారు . ఈ సందర్భంగా సనపల వరప్రసాద్ మాట్లడుతూ వృద్దాప్యం శాపం కాదని మనిషి జీవితం లో బాల్యం,యవ్వనం,కౌమారం,వృద్ధాప్యం..నాలుగు దశలు ప్రతి ఒక్కరూ అనుభవించవలసినదే. నన్నారు .చివరిదశగా వృద్ధాప్యంలో వృద్దులు వారి పిల్లలతో మనుమలతో గడపాలని ఆశతో చూస్తారు కానీ అలాంటి వృద్ధులను ఆదరించి, వారితో కాసేపు మాట్లాడితే వారు చాలా ఆనందం వ్యక్తం చేస్తారన్నారు .ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు ఉద్యోగరీత్యా విదేశాలలో ఉండడం ,తల్లితండ్రులకు దూరంగా ఉండడం సర్వసాధారణం అయిపోయింది.ఈ నేపధ్యంలో వృద్దులను వృద్ధాశ్రమం లో వంచడం విచారకరమన్నారు కనుక తమ తమ తల్లిదండ్రులను ప్రధా శ్రమలో కాకుండా తమ వద్ద ఆలనాపాలనా చూసుకుంటూ తమ ఆనందాలను పంచుకోవాలని పేర్కొన్నారు .తదనంతరం జిల్లాపరిషత్ దగ్గర ఉన్న సెయింట్ జోసెఫ్ వృద్ధాశ్రమానికి సుమారు 80 మంది నిరాశ్రయులయిన వృద్దులకు బియ్యం, కూరగాయలు , వితరణ చేపట్టారు . ఈ కార్యక్రములో

జిల్లా 101 గవర్నర్ పిల్లా అర్జునుడు, విశాఖ కెమిస్ట్ అధ్యక్షుడు బగ్గం.శ్రీనివాస్, మహిళా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుఇల్లూరి .ఇందిరాదేవి.దర్భా.శిరీషా ,కోశాధికారి ఎం .శేషుమని, జాలి వాకర్ డీ హిమబిందు , హిమబిందు.సనపల.పుష్పడిప్యూటీ గవర్నర్ శ్రీమతి ప్రమీల .సమన్వయకర్త కుప్పిలి.మాధవి, గంగాయాచారి ఎం శ్రీనివాస్ , లంక వెంకట సుధాకర్ సనపల .భానుప్రకాష్ అధిక సంఖ్యలో మహిళలు వృద్ధులు పాల్గొన్నారు .

విజయభాను సంపాదకీయం

రైతును కొట్టి కార్పొరేట్లకు!

వ్యవసాయం ప్రపంచానికే అన్నం పెట్టే ఒక గొప్ప వృత్తి. దేశ రక్షణ కోసం విధులు నిర్వహించే సైనికుల వలెనే అందరూ తినడానికి అవసరమైన ఆహారధాన్యాలు పండించే రైతూ గౌరవనీయుడే. అందుకే ఈ దేశంలో జై జవాన్.. జై కిసాన్ నినాదంతో కీర్తిస్తున్నాం. రైతే రాజు అంటాం కానీ ఇదిప్పుడు రాజకీయ నాయకుల ప్రసంగానికి ఒక అంశంగా మారింది తప్పితే ఈ దేశంలో రైతు పరిస్థితి అత్యంత దయనీయంగా తయారైంది. రాష్ట్రంలో రైతులకు అనుకూలంగా సంస్కరణలు తీసుకువస్తున్నారు. అవి అద్భుత ఫలితాలనిస్తున్నాయి. కానీ దేశంలో మాత్రం అలా జరగడం లేదు. దేశ పాలకులు వ్యవసాయంపై కక్షగట్టినట్టు వ్యవహరిస్తున్నారు. కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు దేశ వ్యవసాయ రంగానికి గుదిబండలా మారాయి. రైతు తన పొలంలోనే కూలీగా మారబోయే పరిస్థితి తీసుకువస్తున్నారు.

రైతు బాగుండాలంటే ఏం చేయాలో స్పష్టమైన అవగాహన అవసరం. వ్యవసాయం అంటేనే సవాళ్లు. ప్రకృతి వైపరీత్యాలు, ఎండ, వానలతో పోరాడి రైతు పంట పండిస్తాడు. అతనికేం చేస్తే నిలదొక్కుకోగలడో ఆలోచన చేయగలిగే గొప్ప మనసు ఉండాలి. రాష్ట్రంలో అలా ఆలోచించే పాలకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ రూపంలో లభించడం తెలంగాణ రైతుల అదృష్టం. ఆయన వ్యవసాయరంగంలో కీలక సంస్కరణలు తీసుకువచ్చారు. వ్యవసాయమే కేంద్రంగా పాలన సాగుతున్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్, నియంత్రిత వ్యవసాయ విధానం, రైతు సమన్వయ సమితుల ఏర్పాటు.. ఇలా అనేక రైతు అనుకూల కార్యక్రమాలు చేపట్టారు. వీటితో రైతు ధైర్యంగా వ్యవసాయం చేసే పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలో వ్యవసాయం పండుగలా మారింది.

ఇక దేశంలో ఇందుకు పూర్తి భిన్నంగా పాలన సాగుతున్నది. ప్రధాని మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్థికవ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసింది. ప్రైవేట్ రంగానికి, కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ రాష్ట్రాల హక్కులను హరించే నిర్ణయాలను తీసుకుంటున్నారు. దేశంలో రైతు వ్యతిరేక పాలన నడుస్తున్నది. గుజరాత్ మోడల్‌గా ఇప్పటికే దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌కు కట్టబెట్టారు. తాజాగా వ్యవసాయ, విద్యుత్ రంగాలపై కన్నేశారు. విద్యుత్‌ను ప్రైవేట్‌కు అప్పజెప్పి రైతుల మోటర్ల దగ్గర మీటర్లు బిగించి మళ్లీ బిల్లులు కట్టే పరిస్థితిని కేంద్రం తీసుకువచ్చింది. ఇదే జరిగితే రైతు తీవ్రంగా నష్టపోతాడు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రైతులకు ఉచిత కరెంట్‌ను దూరం చేసే ప్రమాదమున్నది. తద్వారా రైతు తీవ్ర ఆర్థిక ఒత్తిళ్లకు లోనవుతాడు. మళ్లీ అప్పులపాలయ్యే అవకాశం ఉంటుంది. వ్యవసాయ బిల్లులను కేంద్ర ప్రభుత్వం విపక్షాల నిరసనల మధ్య మూజువాణి ఓటుతో ఆమోదం తెలుపుకున్నది. బీజేపీ ప్రభుత్వంలోని భాగస్వామ్య పక్షాలు సైతం తీవ్రంగా వ్యతిరేకించాయి. కేంద్రమంత్రి సైతం రాజీనామా చేశారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ నిర్ణయం వ్యవసాయరంగానికి గొడ్డలిపెట్టు లాంటిది.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో వ్యవసాయ మార్కెట్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుంది. వ్యవసాయం కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్తుంది. వారు ఎంతంటే అంత అనే చందంగా తయారవుతుంది. ఉదాహరణకు జియో సిమ్ తీసుకొచ్చిన కొత్తలో ఏడాదిపాటు ఉచితంగా అన్ని సేవలను వినియోగదారులకు అందించారు. అప్పటివరకు అంతంత మాత్రంగానే ఇంటర్నెట్, ఇతర సాంకేతికతలను ఉపయోగించినవారు ఉచితంగా వస్తుంది కదా అని కావాల్సినదానికంటే ఎక్కువే వాడేశారు. ఏడాది తర్వాత రుసుమును విధించినా అలవాటుపడ్డారు. ఇప్పుడు వ్యవసాయం, రైతుల పరిస్థితీ అంతే.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వం, పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. ముఖ్యమంత్రి చేపడుతున్న రైతు అనుకూల నిర్ణయాలకు కృతజ్ఞతగా నేడు రాష్ట్రవ్యాప్తంగా ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో రైతులు ర్యాలీలు తీస్తూ తమ మద్దతును తెలుపుతున్నారు. అదే సమయంలో కేంద్ర వైఖరికి తీవ్ర నిరసన తెలుపుతున్నారు. దేశంలో రాబోయే రైతు ఉద్యమానికి రైతుల సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన ఉన్న సీఎం కేసీఆర్ నాయకత్వం వహించాలని దేశం కోరుకుంటున్నది. దేశ రైతాంగాన్ని ఏకం చేసేందుకు ఆయన వెనుకాడరు.

వాసుపల్లి ఇంటికి విజయసాయిరెడ్డి

స్వాగతం పలికిన వాసుపల్లి కుటుంబ సభ్యులు

విశాఖసిటీ : ఇటీవల కాలంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన వాసుపల్లి కుటుంబ సభ్యుల ఆహ్వానంమేరకు రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నివాసానికి గురువారం వి. విజయసాయిరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా మర్రిపాలెంలోని వాసుపల్లి కుటుంబ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కొద్దిసేపు ఇద్దరి మధ్య మాటలు కొనసాగాయి. వాసుపల్లి గణేష్ కుమార్ సతీమణి ఉషారాణి, కుమారులు సూర్య, సాకేత్ లను పరిచయం చేసుకుని సరదాగా సంభాషించారు. విజయసాయిరెడ్డి వెంట విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయప్రసాద్, వైసీపీ నాయకుడు కోలా గురువులు తదితరులున్నారు.

లయోలా వృద్ధాశ్రమానికి నిత్యావసరాల పంపిణీ

వనితా వాకర్స్ క్లబ్
లయోలా ఓల్డేజ్ హోమ్
(వృద్ధుల,నిరాశ్రయుల ఉచిత ఆశ్రయం)

మురళి నగర్: ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు మురళినగర్ వనితా క్లబ్ అధ్యక్షురాలు ఉమాదేవి శుభాకాంక్షలు ఉమాదేవి శుభాకాంక్షలు తెలియజేశారు. వృద్ధాప్యం అనేది శాపం కాదు,అది జీవితంలో ఒక భాగం మాత్రమే వృద్ధులు నిరాదరణకు గురికాకూడదు వాళ్ళ ఆశీశ్శులే మనకు శ్రీ రామరక్ష. ఈ సందర్భంగా వనితావాకర్స్ క్లబ్ మురళీ నగర్ పెందుర్తి లో గల లయోలా వృద్ధాశ్రమమునకు నిత్యవసర వస్తువులు బట్టలూ పండ్లూ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనపరెడ్డి ఉమాదేవి కార్యదర్శి వినీల, కోశాధికారి మహాలక్ష్మి కార్యవర్గం సభ్యు లు పాల్గొన్నారు.

గాజువాక ట్రాఫిక్ సిఐగా యంఎస్‌డి ప్రసాద్ భాధ్యతలు స్వీకరణ

బాధ్యతలను స్వీరిస్తున్న దృశ్యం

గాజువాక: ట్రాఫిక్‌పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా యం. ఎన్.డి.ప్రసాద్ బాధ్యతలను స్వీరించారు. గురువారం ఆయనకు పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది ఘన స్వాగతం పలికారు. పూలమాలలువేసి,పుష్పగుచ్ఛానిచ్చి స్వాగతించారు. విశాఖ రేంజ్‌లో ఉన్న ప్రసాద్ గాజువాక ట్రాఫిక్ సి.ఐ. బాధ్యతలను స్వీకరించడంపట్ల సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ. ప్రసాద్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని, లేని యెడల చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై అప్పలనాయుడు,రమేశ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాజువాక లాఅండ్ ఆర్డర్ సిఐగా హెచ్ మల్లేశ్వరరావు

గాజువాక: సౌత్ సబ్‌డివిజన్ గాజువాక పోలీస్‌స్టేషన్ శాంతిభద్రతల విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా హెచ్.మల్లేశ్వరరావు భాధ్యతలను స్వీకరించారు. ఇంతవరకు సూరినాయుడు విధులు నిర్వహించగా బదిలీపై వెళ్లారు. దీంతో గురువారం మల్లేశ్వరరావు బాధ్యతలను స్వీకరించారు. ఆయనకు సిబ్బంది పూలమాలలతో ఘనంగా స్వాగతం పలుకుతూ అభినందనలను తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కల్గించినవారు ఎంతటివారైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పౌరులపట్ల స్నేహపూర్వకంగా మెలుగుతూ బాధితులకు న్యాయం చేసేందుకు కృషిచేస్తామని అన్నారు. స్వాగతం పలికిన వారిలో ఎస్సైలు భద్రరావు, గణేశ్,సూర్యప్రకాష్, ఏఎస్ఐలు పోలీస్‌సిబ్బంది.

దళిత మహిళ పై అత్యాచారానికి పాల్పడిన వారిని తక్షణమే ఉరి తీయాలి

గాజువాక: యూపి లో దళిత మహిళపై అత్యాచారం చేసిన మానవ మృగాలను వెంటనే ఉరి తీయాలని పారిశ్రామిక ప్రాంత భీమ్ సేన కో కన్వీనర్ యు. వి. రావ్, బి ఎస్ పి వార్డు అధ్యక్షులు సైదా సుదర్శన డిమాండ్ చేశారు. గురువారం జీవిఎంసీ 40, 62, 63 వార్డ్ పరిధిలో భీమ్ సేన యువకులు, మహిళలతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా 62 వ వార్డ్ బిఎస్పి అధ్యక్షులు అనపర్తి సైదా సుదర్శన్ మాట్లాడుతూ యూపీలో మనువాద , ఆధిపత్య కుల అహంకారంతో మనీషా వాల్మీకిని అతి ఘోరంగా అత్యాచారం చేసి, నాలుకనుకోసి, వెన్ను విరగొట్టి చావుకు కారణమైన వారిని ఉరి తీయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన నిర్భయ సంఘటన కంటే అత్యంత నీచమైన ఘోరమైన సంఘటన అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమలులో ఉన్నప్పటికీ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జై భీం బాక్సిం సంగ్ క్లబ్ అధ్యక్షులు టైసన్ రామారావు, కాకరలోవ యూత్ ప్రతినిధి రాజా, స్థానిక మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నివాసంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్న దక్షిణ నియోజకవర్గ వార్డు అధ్యక్షులు, కార్పొరేట్ అభ్యర్థులు తదితరులు

పలు రకాల చోరీలకు పాల్పడ్డ ముఠాల గుట్టు రట్టు...

కేసుల వివరాలను వెల్లడించిన డిసిపి సురేష్ బాబు

విశాఖపట్నం, అక్టోబర్ 1: పలు దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాల గుట్టును క్రైమ్ పోలీసులు రట్టు చేశారు. ఈ సందర్భంగా గురువారం మధ్యాహ్నం పోలీస్ కమిషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో క్రైమ్ డీసీపీ ఇందుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.

ఈ ఏడాది ఆగస్టు 19న సాలిగ్రామ పురం లోని గణేష్ నగర్ లో గల త్రిముఖ విగ్నేశ్వర ఆలయంలో దొంగలు చొరబడి నాలుగు గ్రాముల పుస్తెలతాడు, రెండు కిలోల నాలుగు వందల గ్రాముల వెండి వస్తువులను దోచుకో పోయారు. ఆలయ పూజారి సూర్యప్రకాశరావు నాలుగో పట్టణ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి దొంగతనానికి పాల్పడింది పాత డైరీ ఫార్మ్ కి చెందిన కే జగదీష్ బాబు, కే దుర్గాప్రసాద్, ఓ 16 ఏళ్ల బాలుడిగా గుర్తించి, అదుపులోకి తీసుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బాలుడిని జువైనల్ హోమ్ కి అప్పగించారు.

అలాగే గత నెల 28న రామ్ నగర్ లోని విష్ణు భవన్ అపార్ట్మెంట్లో గ్యాస్ సిలిండర్ తో పాటు ఎనిమిది వేల రూపాయల నగదు చోరీకి గురైంది. కేసు నమోదు చేసిన మూడో పట్టణ క్రైమ్ పోలీసులు దొంగతనానికి పాల్పడింది సికింద్రాబాద్ జిల్లా వాసి పెదగంట్యాడ, సమతా నగర్ లో నివాసం ఉంటున్న పి కృష్ణారెడ్డిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ దొంగతనంతో పాటు నగరంలో మరో రెండు సిలిండర్లను, కాకినాడలో హోండా యాక్టివ్ బైక్ ను కృష్ణారెడ్డి చోరీ చేసినట్లు గుర్తించి మూడు గ్యాస్ సిలిండర్లను బైకును స్వాధీనం చేసుకున్నారు.

అదేవిధంగా గంగవరంలో నివాసం ఉంటున్న వృద్ధుని మెడలోని బంగారు గొలుసు చోరీ చేసిన యువకుడిని న్యూ పోర్ట్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పెదగంట్యాడ లో నివాసం ఉంటున్న పి రాజేశ్వరరావు ఈనెల 28న ఇంటి నుండి బయటకు వెళ్ళగా, ఇంట్లో ఉన్న వృద్ధుని మెడలోని పావుతులం బంగారు గొలుసు లాక్కొని గొలుసుతో దొంగ పారిపోయాడు. ఈ మేరకు రాజేశ్వరరావు ఫిర్యాదు చేయడంతో, దొంగతనానికి పాల్పడింది అదే గ్రామానికి చెందిన చేపల ఆనంద్ అనే యువకుడుగా గుర్తించి, అదుపులోకి తీసుకొని పోలీసులు బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

అయితే ఈ దొంగతనం పై దర్యాప్తు చేస్తున్న పోలీసులకు జిల్లాలోని అచ్యుతాపురంలో మూడు ఆలయాల్లోని హుండీలను పగలగొట్టి నగదు కాజేసిన గంగవరం ప్రాంతానికి చెందిన కర్రీ దేవుడు, బడే లక్ష్మణరావులు చిక్కడం గమనార్హం. పై ఇద్దరిని క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకొని అచ్యుతాపురం పోలీసులకు అప్పగించారు. దొంగల ముఠాలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన క్రైమ్ ఏ సి పి లు సిహెచ్ పెంటారావు, త్రినాధ రావు, క్రైమ్ సిఐలు సింహాద్రి నాయుడు, అవతారం, క్రైమ్ ఎస్ఐలు ఎన్ వి భాస్కర్ రావు, కే శ్యాంసుందర్, సిబ్బందిని ఈ సందర్భంగా డి సి పి సురేష్ బాబు అభినందించారు. ఈ సమావేశంలో క్రైమ్ డీసీపీ వేణుగోపాలనాయుడు కూడా పాల్గొన్నారు.

నూతన రైతాంగ చట్టంపై వామపక్షాలు దీక్ష

మధురవాడ : బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతాంగ చట్టాన్ని నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం దీక్ష నిర్వహించారు, మధురవాడ జీవీఎంసీ జోనల్ కార్యాలయం ముందు సీపీఐ నగర కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు,సీపీఎం మధురవాడ జోన్ కార్యదర్శి దొడ్డి అప్పలరాజు లు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి రావడానికి నాడు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోగా ధరలు మరింత భారం వేశారన్నారు.

వాగ్దానం చేసిన నల్లధనాన్ని వెనక్కి తీసుకురావడం అలావుంచి, దేశంలోని బ్యాంకులను మోసగించిన 36 మంది వేలాది కోట్ల ప్రజల డబ్బుతో విదేశాలకు పారిపోయేందుకు ఎర్ర తివాచీ పరిచి వీడ్కోలు చెప్పారని ఎద్దేవా చేసారు. రైతుల ఆదాయం రెట్టింపు మాట అటుంచి, తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక రైతుల ఆత్మహత్యలు నేటికీ కొనసాగుతున్నాయన్నారు. ఢిల్లీలో, తమిళ రైతుల ఆందోళనలు, వందలాది కిలోమీటర్లు కాలినడకన నాసిక్ నుండి ముంబయి చేరుకున్న వేలాది మహారాష్ట్ర రైతులు, ఢిల్లీ చుట్టుపక్కల ఏడు రాష్ట్రాలకు చెందిన 103 సంఘాల రైతులు ఢిల్లీ ముట్టడి రైతుల దుస్థితికి నిదర్శనమన్నారు.రాష్ట్రంలో వైస్సార్ ప్రభుత్వం 15 మాసాల కాలంలోనే 1.25 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని విమర్శించించారు.

మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి రాష్ట్రాలకు గల అధికారాలకు కత్తెర వేసి నియంత్రణ ధోరణితో వ్యవహరి స్తోందని ఆరోపించారు. వ్యవసాయం, సహకారం వంటి రంగాలు పూర్తిగా రాష్ట్రాల జాబితాలో ని అంశాలని కానీ నేడు రాష్ట్రాల ప్రాముఖ్యత కాదని రైతులను, వ్యాపారవర్గాల వారిని బానిసలుగా చేసి 3 వ్యవసాయ బిల్లులు పార్లమెంటులో ఆమోదించారంటే రైతాంగం పట్లా ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది అన్నారు. ఈ నిరసన దీక్షలలో సీపీఐ సీపీఎం నేతలు ఎం.డి.బేగం,పి.రాజ్ కుమార్, జి.వేలంగిని రావు, బి.భారతి, వి.సత్యనారాయణ, డి.కొండమ్మ, ఎం.సన్నిపాత్రుడు, ఎ.గురుమూర్తి రెడ్డి కె.జగ్గస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరోనా సురక్షిత చర్యలు మెరుగుపరచండి

ఆర్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం

విశాఖపట్నం : ఇటీవల ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, 9,10 వ తరగతుల విద్యార్థులకు సందేహాలు నివృత్తి పేరిట ప్రారంభించిన పాఠశాలల తరగతి గదులను చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శకుంతల,జిల్లా సైకాలజీ విభాగం అధ్యక్షుడు డాక్టర్ కె.జగ్గారావు తో పాటు ఫోరం సభ్యులు గురువారం విశాఖ నగరం మురళీ నగర్ లోని వివిధ ప్రైవేట్ పాఠశాలలు, మాధవ ధార మునిసిపల్ హైస్కూల్ ను సందర్శించారు.అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థుల నుండి,భౌతిక దూరం పాటించడం, శానిటైజర్లు వినియోగం, తరగతులు ఎన్ని గంటలు నిర్వహిస్తున్నారు, మాస్కులు ప్రభుత్వం నుండి అందిస్తున్నది, లేనిదీ ఆయా వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో యాజమాన్యాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతున్న చర్యలును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం మాట్లాడుతూ, పాఠశాలల్లో ఉపాధ్యాయులు,సందేహాలు నివృత్తి చేసేటపుడు కరోనా వ్యాధి ప్రబలకుండా విద్యార్థులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ముందుగానే క్లుప్తంగా వివరించాలని అన్నారు,ప్రాణం కన్నా మిన్న ప్రపంచంలో ఏదీ లేదన్న విషయం, ఉపాధ్యాయులు, పిల్లలు వారి తల్లిదండ్రులు గాని గ్రహించి,జాగ్రత్తలతో అడుగులు వేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకొల్పి బాలల హక్కులను సంరక్షిం చాలని కోరారు.విశాఖ నగరంతో పాటు జిల్లా లోని ప్రభుత్వ,ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలన్నింటిని సందర్శించి కరోనా ఆరోగ్య కిట్లు, సదుపాయాలు కల్పన ఇబ్బందులు,సేకరిస్తామని,ఆయ వివరాలను స్థానిక శాసన సభ్యులు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి,రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు అందజేస్తామని అన్నారు. ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి శకుంతల, బొడ్డేపల్లి సంతోష్, సైకాలజీ విభాగం జిల్లా అధ్యక్షుడు జగ్గారావు లు మాట్లాడుతూ,తాము ఈ పాఠశాలతో పాటు మరిన్ని పాఠశాలలను సందర్శించినపుడు విద్యార్థులు కరోనా వ్యాధి బారిన పడకుండా ఎలా ఉండొచ్చు,ఎటువంటి చర్యలు తీసుకోవాలో,నివారణ చర్యలు, సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు,వీటిని పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్, జివిఎంసి కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళతామని, విద్యార్థులకు వెన్నంటి ఉండి మెరుగైన,సంపూర్ణ ఆరోగ్య సదుపాయాలు కల్పించే వరకు విశ్రమించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఉపాధ్యక్షుడు బొడ్డేపల్లి సంతోష్ కుమార్, అర్బన్ జిల్లా కార్యదర్శులు,కరుణాకర్,ఎం.చినతల్లి పాల్గొన్నారు.

కరోనాలో వారి సేవలు ప్రశంసనీయం

వాలంటర్లు, హెల్త్ సెక్రటరీలకు కోవిడ్ వారియర్ సర్టిఫికేట్‌లు ప్రధానం

అక్కయ్యపాలెం : కరోనా నేపథ్యంలో వార్డు వాలంటర్లు హెల్త్ సెక్రటరీలు అందించిన సేవలు ప్రశంసనీయమని నాలుగో జోన్ జోనల్ కమిషనర్ పి.సింహాచలం కొనియాడారు. గురువారం ఇక్కడ అక్కయ్యపాలెం కేంద్రీయ విద్యాలయం ఎదురుగా మూవింగ్ మైండ్స్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో పలువురు వార్ట్ వాలంటర్లు , హెల్త్ సెక్రటరీలకు అతిధుల చేతుల మీదుగా కోవిడ్ వారియర్ సర్టిపికేట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం , జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు స్వచ్ఛాంద సంస్థ అధ్యక్షుడు జేవీ ప్రభాకర్, సహాయ కమిషనర్ రాంనారాయణ తదితరుల పాల్గొని వార్డు వాలంటీర్లు, హెల్త్ సెక్రటరల సేవలను వారు కొనియాడారు. కరోనా నేపథ్యంలో వీరు ప్రాణాలకు సైతం తెగించి సేవలు అందించారని అభినందనలు తెలిపారు. ప్రజా సేవలు కోసం పరితపించే వారే నిజమైన సేవాతత్పురులుగా వీరిని అభివర్ణించారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు సాగాలని వీరు అకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాజకుమారి, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగ ఫలితమే ఆంధ్రరాష్ట్ర అవతరణ

అనకాపల్లి : పట్టణంలో మెయిన్‌రోడ్‌లో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద గురువారం పొట్టి శ్రీరాములు భవన నిర్మాణ నిర్వాహకుడు పిఎంఎన్ నర్సింహమూర్తి ఆద్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, తదితరులు హాజరై పొట్టి శ్రీ రాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

అనంతరం ఆయన చేసిన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని అన్నారు. ఈ కార్య క్రమంలో వీరభద్రరావు మాష్టారు, సూరి శెట్టి బాల తదితరులు పాల్గొన్నారు.

కాశీపురంలో మరో పాజిటివ్ కేసు నమోదు

దేవరాపల్లి : దేవరాపల్లి పిహెచ్‌సి పరిధిలోని కాశీపురం గ్రామంలో గురువారం మరో పాజిటివ్ కేసు నమోదైనట్లు వైద్యులు తెలిపారు. తాజాగా మళ్ళీ కరోనా పాజిటివ్ కేసులు రావడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామానికి చెందిన 28 ఏళ్ళ యువతకు పాజిటివ్ వచ్చిందని తెలియగానే గ్రామ సచివాలయం సిబ్బంది అప్రమత్తం అయ్యి గ్రామ పరిసరప్రాంతాల్లో శానిటేషన్ చేశారు. ప్రజలు జాగ్రత్తలు వహించి భౌతిక దూరం పాటించి, మాస్కులు ధరించాలన్నారు.

చోడవరంలో మూడవరోజు కొనసాగుతున్న

వామపక్ష పార్టీల రిలే దీక్షలు

3 వ రోజు నిరసన దీక్షలో పాల్గొన్న వామపక్ష పార్టీల నాయకులు

చోడవరం : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వచ్చిన రైతు బిల్లు వెనక్కు తీసుకోవాలని కోరుతూ వామపక్షాల నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడవ రోజు కొనసాగాయి. తాసిల్దార్ కార్యాలయం గేటు వద్ద వామపక్షాల నాయకులు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతు బిల్లు తక్షణం వెనక్కి తీసుకోవాలని, నకిలీ విత్తనాలు నిరోధించే కార్యక్రమం చేపట్టాలని, రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, రైతులు సాగు చేస్తున్న భూమికి పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు సోమిరెడ్డి నాయుడు, రెడ్డిపల్లి అప్పలరాజు, భాస్కర్, నెమల హరి, బీ దేవుళ్ళు, సత్యనారాయణ, నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఒల సమస్యలు పరిష్కరించాలని నిరసన

అచ్యుతాపురం : విఆర్‌ఒ లు తమ సమస్యలు పరిష్కరించాలంటు స్థానిక తహశీల్దార్ కార్యలయం వద్ద గురువారం నిరసన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. విఆర్‌ఒలకు పదోన్నతులు కలిపించాలని, బయోమెట్రిక్ విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని తదితర సమస్యలను వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల విఆర్‌ఒలు పాల్గొన్నారు.

నాగవంశం కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు

భీమునిపట్నం: గత ప్రభుత్వాలు నాగవంశం ప్రజలను ఓటుల కోసమే ఉపయోగించుకునే వారు కానీ ప్రస్తుత ప్రభుత్వం నాగవంశం కులాన్ని గుర్తించిన ప్రభుత్వం . నాగవంశం కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి. రాజ్యసభ సభ్యులు ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్‌ఛార్జ్ విజయసాయిరెడ్డికి భీమిలి శాసన సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి) కి హృదయపూర్వక కృతజ్ఞతలు. మరియు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అప్పికొండ అప్పలనాయుడు ఎన్నింటీ అచ్చిబాబు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, బోని సంజీవరావు,నల్లి. నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ లో వ్రతాలు నిర్వహించేందుకు ట్రైల్ రన్ విజయవంతం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం సన్నిధిలో పాత కళ్యాణ మండపం వద్ద అక్టోబర్ 3 నుండి ప్రారంభం కానున్న ఆన్ లైన్ వ్రతాలు గురువారం ఉదయం గం. 9:30 ని.లకు శ్రీ స్వామి అమ్మవార్ల విగ్రహాల ముందు దేవస్థానం కార్య నిర్వహణాధికారి జ్యోతి ప్రజ్వలన చేసి ట్రైల్ రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో వి.త్రినాధరావు మాట్లా డుతూ భక్తులు శ్రీ స్వామివారి వ్రతములు పరోక్షంగా నిర్వహించు కొనుట కు గాను ఆన్ లైన్ ద్వారా రుసుము చెల్లించితే యూట్యూబ్ లింకు పంపబడునని, కావున భక్తులు యూట్యూబ్ లింకు ద్వారా శ్రీ స్వామి వారి వ్రతము నిర్వహించుకోవచ్చని మరియు వీక్షించవచ్చని తెలిపారు. ఈ ట్రైల్ రన్ కార్యక్రమంలో ఈవో వి.త్రినాధ రావు తో పాటు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు ఆలయ ఏఈవో భ్రమరాంబ,పి ఆర్వో కొండలరావు మరియు ఆలయ అధికారులు, వేద పండితులు,ఉప ప్రధానార్చకుడు కోట.శ్రీనివాస్, వ్రత పురో హితులు ముత్య. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు

చీరలు పంపిణీ

అనకాపల్లి : అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ మాతృమూర్తి గుడి నాగమణి జన్మదినం సందర్భంగా వైసీపీ పట్టణ కార్యదర్శి గైపూరి రాజు ఆధ్వర్యంలో గురువారం ప్రముఖ వైద్యులు జి. రామ్మూర్తి ఇంటి వద్ద కేక్ కటింగ్ చేశారు. అనంతరం 50 మంది నిరు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు, వైసీపీ నాయకులు జాజుల రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు, విల్లూరి బాల, ఆడారి శ్రీనివాసరావు, పలకా వాసు, నానీ, ఈతలపాక శివ పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్‌లో

మిడ్ కార్పొరేట్ బ్రాంచి నూతన శాఖ ప్రారంభం

విశాఖపట్నం : భారతదేశంలోనే 7వ అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం, సరస్వతి పార్క్, దాబాగార్డెన్స్ వద్ద రూ.25 సిఆర్ మరియు అంతకంటే ఎక్కువ ఋణ ఖాతాలను నిర్వహించ డానికి మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ ను ప్రారం భించింది. ఈ శాఖను హైదరా బాద్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ - ఎ కె మెహపాత్రా, జోనల్ మేనేజర్ - రామ్ కుమార్ దాస్, డిప్యూటీ జోనల్ మేనేజర్ - సందీప్ పట్నా యక్, ఎజిఎం/ బ్రాంచ్ మేనేజర్ - పిఓ వెంకట రమణ సమక్షంలో ప్రారంభిం చారు. జిఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఎండి కట్టా గంగాధరరావు, ఫ్యూయెంట్ గ్రిడ్ ప్రైవేట్ లిమి టెడ్ ఎండి - జి. శేషా మురళీకృష్ణ ఇతర కస్టమర్లు మరియు బ్యాంక్ అధికారులు కూడా సరైన సామాజిక దూరం పాటిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్లమెంటు మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శిగా సుకల రమణమ్మ

టిడిపి అనకాపల్లి పార్లమెంటు మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శిగా నర్సీపట్నం మండలం మాజీ ఎంపీపీ సుకల రమణమ్మ నియామకం

నర్సీపట్నం : తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం మహిళా కమిటీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నర్సీపట్నం మాజీ ఎంపీపీ సుకల రమణమ్మ నియమించడం జరిగిందని దీనికి సంబంధించిన నియామక పత్రం వచ్చింది అని ఆమె విజయభాను ప్రతినిధికి తెలిపారు. దీనికి సంబంధించిన నియామక పత్రం తో పాటు సమాచారం అందినట్లు ఆమె విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ తనను నమ్మి తనకు ఇచ్చిన ఈ పదవికి తగిన న్యాయం చేస్తానని అన్నారు .గతంలో నర్సీపట్నం మండలం మండలాధ్యక్షురాలు పదవిని సక్రమంగానే, ప్రజలు మెచ్చుకునే విధంగా పరిపాలన అందించాలని భావిస్తున్నానన్నారు. గ్రామాన్ని ఆదర్శం గా తీర్చిదిద్దడంలో కూడా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు, విలేకరులు, రాజకీయ నాయకులు, అధికారులు గ్రామస్తులు సహకరించారని అన్నారు.అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి గా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె విలేకరులకు తెలిపారు. ప్రస్తుతం మండలంలోని ధర్మసాగరం గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. తను రాజకీయంగా ఎదగడానికి చేదోడువాదోడుగా ఉన్న తన భర్త సుకల అప్పలనాయుడు (వైజాగ్ అప్పలనాయుడు)ప్రస్తుతం గ్రామ విశాఖ డైరీ సంఘం అధ్యక్షుడు గా ఉన్నారు. అక్టోబర్ 2వ తేదీన తన భర్త పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి మంచి వార్త రావడం సంతోషంగా ఉందని ఆమె విలేకరులకు తెలిపారు.

ఎన్.ఆర్.పురం పంచాయతీ గ్రామాలలో వైద్య శిబిరం ఏర్పాటు : డాక్టర్ సతీశ్

యన్ఆర్.పురంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసిన భీమవరం పిహెచ్‌సి డాక్టర్ సతీష్

అనంతగిరి : అనంతగిరి మండలం ఎన్ఆర్.పురం పంచాయతీలో భీమవరం పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజుల క్రితం రొంపల్లి పంచాయతీ కరక వలస గ్రామం లో వింత వ్యాధితో గిరిజనులు పలు వురు మృతి చెందడం తెలి సిందే. అయితే ఎన్ ఆర్ పురం పంచాయతీలా కూడ ఈ వ్యాధి వ్యాపించి రాయిపాడు గ్రామంలో బొండం దాలయ్య అనే వ్యక్తి బుధవారం మృతి చెందడు ఒక్కసారిగా గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు వెంటనే భీమవరం పీహెచ్సీ వైద్య సిబ్బంది తెలియజేయగా వెంటనే వైద్య శిబిరం ఏర్పాటు చేశారు డాక్టర్ సతీష్ తెలిపిన వివరాల మేరకు వైద్య శిబిరంలో సుమారు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న అందరికీ తనిఖీ చేయగా ముగ్గురు వ్యక్తులకు కాళ్ల వాపులు ఉన్నట్టుగ గుర్తించారు. పౌష్టిక ఆహార లోపం వలన మెరుగైన మంచినీటి సదుపాయం లేకపోవడం వల్ల కలుషిత ఊట నీరు త్రాగడం వలన రావొచ్చని మరియు అతిగా నాటు సారా మద్యం సేవించటం వలన ఇటువంటి వ్యాధులు రావొచ్చని తెలిపారు. అన్ని గ్రామాలు కూడా సందర్శించి క్రిటికల్ గా కేసులను మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తామని తెలిపారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శి అర్జున్ తెలిపిన విరాలు మేరకు మెరుగైన రహదారి సౌకర్యం లేకపోవడం ఇక్కడ ఉన్నా గిరి జనులు వైద్యానికి ఇబ్బందికి గురవుతున్నారని వైద్య సదుపాయానికి దూరమవుతున్నారని తెలిపారు మరియు రోడ్డు వేయటానికి ఫారెస్టు డిపార్టుమెంట్ ఆదేశాలు ఇవ్వలేదంటూ తెలిపారు.

ఈ వైద్య శిబిరం కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ నగేష్ పట్నాయిక్ సెక్రటరీ అర్జున్. హెచ్‌వి వి.లక్ష్మీ సహచర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హెూమం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో గురువారం ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు. దుష్ట శక్తులను రక్షించేది,శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యం గిరా దేవతా హెూమాన్ని లోక శ్రేయస్సు కొరకు, సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హెూమాన్ని చేసారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలు,మంగళ వాయి ద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.ఈ కార్యక్రమాలు కొంపెల్ల మూర్తి,చిట్టెం.నగేష్ మరియు వేద పండితులు, వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు,సూపరింటెండెంట్లు కర్రా.శ్రీనివాస్, అనకాపల్లి ప్రసాద్, కోటమర్తి.సతీష్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సంఘం విశాఖసిటీ సెక్రెటరీగా

లోగిశ గణేష్ నియామకం

సింహాచలం: గ్రామీణ వైద్యులసంఘం విశాఖపట్నం జిల్లా కి కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీలో సిటీ సెక్రటరీ గా లోగిశ గణేష్ ని నియమించారు. ఈ కమిటీ ముఖ్య అతిథిగా లైన్స్ కేన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వంశీదర్ పుత్రే హాజరుకాగా జోనల్ అధ్యక్షులు కార్యదర్శులు జంగంజోషి ఐ.గోపాలరావు ఆధ్వ ర్యంలో నియామకం జరిగింది నియామకం పత్రాన్ని డాక్టర్ వంశీధర్ చేతులు మీదుగా గణేష్ అందుకున్నారు ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పదవి అలంకరణ కోసం కాదని కష్టపడి పనిచేసేవారికి కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని నాకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకొని నా సేవలు మరింత విస్తృతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ఇంఛార్జి ఆకుల శ్రీనివాస్ మరియు సిటీ అధ్యక్షులు కార్యదర్శులు ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి

మండల బీజేపీ అధ్యక్షులు వంతల తమ్మన్న

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బిజెపి మండల బాడీ సర్వసభ్య సమావేశములో నిర్ణయించి మండల కమిటీలు మార్పుచేర్పులు భవిష్యత్తు కార్యాచరణ కోసం చర్చించుకుని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు. వంతల తమ్మన్న, ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు మండలములో బూత్ కమిటీ ప్రతి పంచాయతీ కి బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వంతల తమన్నా ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు ఉపాధ్యక్షులు సిహెచ్ సింహాద్రి. సవ తేలి గంగులు. కోనేపు ధర్మనాయుడు. పుట్టాంగి సామేలు కోశాధికారి నాగేశ్వరరావు యువ మోర్చా శంకర్. మహిళ మోక్ష రాజేశ్వరి కిషన్ మోక్ష అప్పన్న. ఎస్సీమోర్చా రాము. గిరిజన మోర్చా భీమన్న. మైనారిటీ మోర్చా జీవరత్నం. సభ్యులు: సంజీవ రావు. రాజారావు. భీమన్న. కొండబాబు.భీమన్న. రఘునాథ్. సన్యాసిరావు. సింహాద్రి. గోవర్ధన్. అప్పలస్వామి. సింహాద్రి. తదితరులు పాల్గొన్నారు

దళిత బాలికపై అత్యాచారం చేసిన నిందితులను

కఠినంగా శిక్షించాలి

యుటిఎఫ్ నాయకులు సబ్బారపు నూకరాజు

A.P. United Teacher's Federation
UTF
APUTF

అచ్యుతాపురం : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో హత్రాస్ లో దళిత బాలికపై అత్యాచారం చేసి మృతికి కారణమైన నిందితులను తక్షణమే ఉరి తీయాలని యుటిఎఫ్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పాఠశాల ఆవరణలో ఆయన కార్యవర్గం సమావేశం నిర్వహించి దళిత బాలిక మనిషా వాల్మీకి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ దళితులపై దాడులు, అత్యాచారాలు జరగకుండ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి , ఎన్ శ్రీనివాసురాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి కొట్టుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు

కొయ్యూరు : కొయ్యూరు మండలం రత్నంపేట, పాడి గ్రామాల మధ్యలో ఉన్న బ్రిడ్జి వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల సుమారు 10 గ్రామాల ప్రజలు రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటు మండల కేంద్రానికి రావాలన్నా, అటు దగ్గరలో గల కేడిపేటకు నిత్యావసర సరుకులకు తెచ్చుకోవడానికి వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. కొన్ని సందర్భాల్లో గర్భిణీలకు సైతం ఆసుపత్రికి తీసుకువెళ్లటానికి అనేక అవస్థలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. అటు అధికారులకు, ఇటు రాజకీయ నాయకులకు అనేకమార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోకుండా పోయిందని పోతున్నారు. ఇప్పటికైనా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నూతన బ్రిడ్జి మంజూరుకు అధికారులు, నాయకులు కృషి చేయాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

రైతన్న సాగునీటి కల.. నెరవేరింది

- వైఎస్సార్ జలకళ పై విస్తృత ప్రచారం - ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లిలో వైఎస్సార్ జలకళ ను ప్రారంభిస్తున్న దృశ్యం

దేవరాపల్లి : పాదయాత్రలో రైతన్న లకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంకు ఒక బోరు రిగ్గు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు అన్నారు. జలకళ పథకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నియోజక వర్గంలో విస్తృత ప్రచారానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరాపల్లిలో బోరు రిగ్గు వాహనానికి మహిళలు హారతులు పట్టి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలు బోరు వెయ్యడానికి పెట్టే ఖర్చులతో అప్పులపాలయ్యే పరిస్థితి రాకుండా, వారి పొలాలకు జలసిరులను అందించేందుకు జగనన్న ప్రభుత్వం అందించిన కనుకే వైఎస్సార్ జలకళ పథకం అన్నారు. ఈ పథకాన్ని ప్రతి రైతు ఉపయోగించుకోవాలని బూడి కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కర్రి సత్యం, బూరె బాబురావు, వరదపురెడ్డి సింహాచలం నాయుడు, కేవీ రమణ, వేచలపు అప్పలనాయుడు, బొడ్డు వెంకటరమణ, సోమిరెడ్డి పేరునాయుడు పాల్గొన్నారు.

మణి భూషణ్ 'దివ్య క్షేత్రం' చిన్న చిత్రాలకు మార్గం

ఓటిటి లో నేడే విడుదల

విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ అండ్ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ,రాబ్ ఫిలింస్ ఇంటర్నేషనల్, టీవీ టూరిజం ఛానల్ అధినేత ప్రముఖ దర్శకుడు మణి భూషణ్ రచన మరియు దర్శకత్వం లో ఇటీవలే శ్రీశ్రీశ్రీ స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి చేతులమీదుగా విడుద లైన ఉత్తమ పర్యాటక చిత్రం దివ్య క్షేత్రం అనే డాక్యూమెంటరీ చిత్రాన్ని ఇండియా లోనే తెలుగు లో మొట్టమొదటిసారి మై సినిమా హాల్ అనే ఓటిటి యాప్ వేదికగా శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ చిత్రాన్ని వీక్షించేందుకు మై సినిమా హాల్ అప్ ని డౌన్లోడ్ చేసుకొని, టికెట్ ని కొని చిత్రాన్ని చూడవచ్చు అని తెలిపారు. ఒక విప్లవాత్మక మార్పుకు దివ్య క్షేత్రం చిత్రం మార్గమయ్యిందని, చిన్న చిత్రాల మనుగడకు, షార్ట్ ఫిలిమ్స్ నిర్మాతలకు ఇది గొప్ప అవకాశమని. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ మై సినిమా హాల్ అప్ కు ప్రమోటర్ అయిన నిర్మాత, హీరో ఆదిత్య భూషణ్ తెలిపారు. ఏవిధమైన సహాయ సమాచారానికైనా 9848418582 ను సంప్రదించి మీ చిత్రాలను ఓటిటిలో విడుదల చేసుకోవచ్చని తెలియజేశారు. దివ్య క్షేత్రం సినిమా విజయనగరం లోని అతి పురాతనమైన, వెయ్యేళ్ళ చరిత్ర కలిగిన శ్రీశ్రీశ్రీ మన్నార్ రాజా వేణుగోపాల స్వామి వారి ఆలయాన్ని, స్వామి వారి వైభవాన్ని, ఆలయ సుందర కట్టడాన్ని మీ కళ్ళముందు ఉంచుతుంది. తప్ప కుండా ఈ చిత్రాన్ని మై సినిమా హాల్ అప్ లో చూసి దేవాలయాల ఉనికిని కాపాడాలని. వంద కొత్త గుళ్ళు నిర్మించడం వచ్చే పుణ్య ఫలం కన్నా ఒక పాత గుడిని పునర్నిర్మించడం వల్ల వచ్చే పుణ్యం గొప్పది అని ఈ సందర్భంగా మణి భూషణ్ తెలియజేశారు.

బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని కార్యదర్శులు నిరసన

గొలుగొండ : బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని గొలుగొండ మండలం రెవెన్యూ కార్యదర్శులు గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి ప్రమోషన్ లేకుండా ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే అధికారులు స్పందించి ప్రమోషన్ కల్పించాలన్నారు. అనంతరం తహశీల్దార్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

రఘుపతి వెంకటరత్నంకు ఘన నివాళి

కాకినాడ : ప్రముఖ సంఘ సంస్కర్త రఘుపతి వేంకటరత్నం నాయుడు 158వ జయంతి సందర్భంగా రఘుపతి వేంకటరత్నం నాయుడు (ఆర్.వి.ఎన్.) స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్థానిక జిల్లా క్రీడామైదానం వద్ద కాకినాడ రూరల్ మాజీ ఎంపిపి వాసిరెడ్డి ఏసుదాసు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ, యుటిఎఫ్ జిల్లా నాయకులు చక్రవర్తి, నగేష్, ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కో కన్వీనర్ సిహెచ్. వెంకట రమణలు వేంకటరత్నం నాయుడు విగ్రహానికి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సాంఘిక దురాచారాలు రూపుమాపేందుకు వేంకట రత్నం నాయుడు కృషిచేసారన్నారు. ఎందరికో విద్య అందించారని, పి.ఆర్.కళాశాల ప్రిన్సిపాల్‌గా తొలిసారిగా మహిళలకు ప్రవేశం కల్పించిన ఘనత ఆయనదే అన్నారు. మద్రాసు విశ్వవిద్యాలయ తొలి తెలుగు వైస్ ఛాన్సలర్‌గా, ప్రముఖ విద్యావేత్తగా వేంకట రత్నం సేవలను కొనియాడారు. రాజా రామ్మోహన్ రాయ్ స్థాపించిన బ్రహ్మ సమాజం ఆంధ్రా లో ముఖ్యంగా కాకినాడ లో స్థాపించి ఎనలేని కృషి చేశారన్నారు. సర్, బ్రహ్మర్షి బిరుదాంకితులైన వేంకట రత్నం నాయుడు అభ్యుదయ సమాజ నిర్మాణాన్ని కోరుకున్నారని ఆయన ఆశయ సాధనకు యుటిఎఫ్ కేంద్రంగా ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కృషి చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకట రమణ, యుటిఎఫ్ నాయకులు వి వి.రమణ లతో పాటు నరేన్, తిరుమలరావు, నిరంజన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'జై జవాన్- జై కిసాన్' స్ఫూర్తి ప్రదాత లాల్ బహుదూర్ శాస్త్రి

(శాస్త్రి జయంతి అక్టోబర్ 2)



సామాన్య కుటుంబంలో జన్మించి, సాధారణ కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించి, నైతిక బాధ్యత గల మంత్రిగా, రాజనీతి గల ప్రధానిగా, భారత దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తిగా చరిత్రలో నిలిచిన లాల్ బహుదూర్ శాస్త్రి ఉత్తరప్రదేశ్ లోని మొఘల్ సరాయ్ లో అక్టోబర్ 2, 1904 న జన్మించారు. వీరి తల్లిదండ్రులు రామ్ దులరీ దేవి, శారదా ప్రసాద్ . లాల్ బహుదూర్ శాస్త్రి కి 7 సంవత్సరాల వయస్సులో తండ్రి మరణించారు.చిన్ననాట ఆర్థిక పరిస్థితి సజావుగా లేక నదిని ఈది పాఠశాల కు వెళ్ళేవారు. ఇంటిపేరు శ్రీ వాత్సవ, కులం తెలుస్తుంది అనే కారణంతో లాల్ బహుదూర్ శాస్త్రి గానే జీవించారు. ఉన్నత విద్య వారణాసిలో ముగియగానే 17 సంవత్సరాల లాల్ బహుదూర్ గాంధీజీ ఇచ్చిన సహాయ నిరాకరణ ఉద్యమం పిలుపుకు ఆకర్షితులైనారు. ఉద్యమంలో పాల్గొని తొలిసారి అరెస్ట్ అయ్యారు. విడుదల అనంతరం కాశీ విద్యా పీఠం లో నాలుగు సంవత్సరాల ఫిలాసఫీ కోర్సు చేసి అనంతరం 1926 లో డిగ్రీ పొందారు. అలా 'శాస్త్రి' డిగ్రీ అయన పేరులో ఇమిడిపోయింది. 1921 లో వీరు 'ది సర్వెంట్స్ ఆఫ్ ది ప్యుపిల్ సొసైటీ' లో చేరి యువకులను సమీకరించి, దేశ భక్తి ప్రబోధం చేపట్టాడు. 1927 లో వీరి వివాహం లలితా దేవి తో జరిగింది. విశేషమేమంటే కట్నంగా ఆయన ఓ రాట్నం, కాస్తంత నూలు తీసుకున్నారు. తన దేశ భక్తిని సంప్రదాయంలో సైతం నిరూపించిన ఘనుడు లాల్ బహుదూర్ శాస్త్రి. 1930 లో ప్రజా చట్ట ఉల్లంఘన ఉద్యమంలో పాల్గొని, ప్రజలు పన్నులు కట్టకుండా ప్రచారం నిర్వహించినందుకు, ఆయనను బ్రిటీష్ వారు రెండున్నర ఏళ్లు జైలులో పెట్టారు. 1939లో రెండో ప్రపంచ యుద్ధం అనంతరం కాంగ్రెస్ పార్టీ సత్యాగ్రహ లు ప్రారంభించింది. అప్పుడు ప్రభుత్వం ఆయనను అరెస్ట్ చేసింది. సంవత్సరం తరువాత విడుదలైన అయన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. మరల ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో మొత్తం తొమ్మిది సంవత్సరాల పాటు జైలు లోనే గడిపారు. 1945లో జైల్ నుండి విడుదలైన వీరు యు పి కేబినెట్ లో పోలీస్, ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగా చేశారు. ఆ తరువాత 1951 లో లోక్ సభ ప్రధాన కార్యదర్శిగా నియమితులైనారు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికల అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శాస్త్రి, నెహ్రూ జే మంత్రి వర్గంలో రైల్వే మంత్రిగా పనిచేసి పలు సంస్కరణలు చేపట్టారు. మొదటి తరగతి, మూడవ తరగతుల మధ్య ఎక్కువ తేడాలు లేకుండా వసతి రూపకల్పనలు కల్పించారు. తాను రైల్వే మంత్రిగా పనిచేస్తుండగా 1956లో జరిగిన ఒక రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రిగా రాజీనామా చేశారు. సహచరులతో పాటు సాక్షాత్తు ప్రధాని వారించినా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేదు వీరు. అదే నైతిక బాధ్యత అంటే..! ఆతర్వాత జరిగిన ఎన్నికల్లో గెలుపొంది రవాణా, ప్రసార శాఖల మంత్రిగా తరువాత వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు. 1961లో హోమ్ శాఖ మంత్రిగా భారత్, చైనా ల మధ్య జరిగిన యుద్ధ సమయంలో అంతర్గత భద్రతల విషయంలో ఎంతో శ్రద్ధ, చాకచక్యం ప్రదర్శించారు. 1964 లో నెహ్రూ మరణానంతరం శాస్త్రి ఏకగ్రీవంగా భారత ప్రధానిగా ఎన్నుకోబడ్డారు. 1965లో ఒకవైపు ఆహార నిల్వల కొరత, మరో వైపు పాకిస్తాన్ యుద్ధ సమస్య, ఆ సమయం లోనే జై జవాన్ %--% జై కిసాన్ నినాదాన్ని శంఖంలా పూరించి పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో భారత్ ను గెలిపించారు. ఆనాటికి దేశం ఆహార సంక్షోభం లో ఉంటే గ్రీన్ రివల్యూషన్స్ కి బాటలు వేశారు. రష్యా మధ్యవర్తిత్వ తో తాష్కండ్ లో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో భారత్ పాకిస్తాన్ ఒక అంగీకారం పై సంతకం చేసి, అదే రోజు 10 జనవరి 1966 న గుండె పోటుతో మృతిచెందారు. మరణానంతరం 1966లో వీరినీ భారత ప్రభుత్వం 'భారతరత్న' అవార్డు తో గౌరవించింది. మరణానంతరం ఈ పురస్కారం అందుకున్న వారిలో వీరే ప్రథములు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలి

యూనియన్ అధ్యక్షురాలు కళావతి, ఉపాధ్యక్షురాలు మంజుల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలని ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అనంతగిరి : అనంతగిరి మండలంలో సిఐటియు ఆధ్వ ర్యంలో అంగన్వాడీ టీచర్ల నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు జి. కళవతి ఉపాధ్యక్షులు పి. మంజుల. కార్యదర్శి ఎస్. సుమిత్ర లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ ప్రీస్కూల్ అంగన్వాడీ లోనే జరపాలని అంగన్వాడీ లను ఉద్యోగభద్రత కల్పించాలని అంగన్వాడీ లను పర్మినెంట్ చెయ్యాలని రాజకీయ నాయకుల సచివాలయ మహిళా పోలీసుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు జి. కుమారి. చిలకమ్మ. కాంతమ్మ. శాంతి. భాగ్య. సిఐటియు కార్యదర్శి. డి. గంగరాజు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రధానోపాధ్యాయులుకు అవగాహన కార్యక్రమం

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ పాఠశాల లో కోవిడ్-19 నిబంధనలు పాటిస్తూ భీమిలి మండలం లో పనిచేస్తున్న ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు కు,.భీమిలి మండలం, మున్సిపాలిటీ లో పనిచేస్తున్న విద్య సంక్షేమ సెక్రటరీలకు, విలేజ్ ఆర్గనైజేషన్ కమిటీ లకు మండల విద్యశాఖాధికారి కె. అమృత బాలామణి అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మధ్యాహ్న భోజన పథకం, పారిశుద్ధ్యం పై పర్యవేక్షణ, మొబైల్ అప్లికేషన్ ద్వారా ఎలా చేయాలో అనే అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఐదు అంచెల పర్యవేక్షణ విధానంలో ఉంటుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లి తండ్రులు కమిటీ,సంక్షేమ మరియు విద్యాసహాయకులు,గ్రామ ఆర్గనైజేషన్ కమిటీలు, విద్యాశాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి రోజువారి రిపోర్టు లు మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ లో నివేదికలు సమర్పిస్తారనీ అన్నారు. ఒకవేళ పాఠశాలలో లోపాలు ఉంటే సంబంధించిన మండల విద్యాశాఖాధికారి ద్వారా టికెట్ రైజ్ చేయబడి సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కు పంపబడతాయనీ అన్నారు. అయితే పాఠశాల ప్రధానో పాధ్యాయులు లోపాలను సరిచేసి ఫొటోలు తో సహ ఉన్నతా ధికారులు ఆన్లైన్ ద్వారా నివేదించాలనీ చెప్పారు. ఉన్నతాధి కారులు సంతృప్తి చెందితే ఆ టిక్కెట్ క్లోజ్ చేస్తారనీ అన్నారు. లేనిఎడల మరల ప్రధానోపాధ్యాయులు కు పంపి సరిచేయమనీ ఆదేశిస్తారనీ చెప్పారు.ఈ విధానంలో రోజువారీ హాజరు, బియ్యం, వారానికి ఒకసారి గ్రుడ్డు ఇస్తున్నట్లు ఆన్లైన్ లో నమోదు చేయవలసి ఉంటుందనీ తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి టాయిలెట్,వాష్ బేసిన్, స్కూల్ బిల్డింగ్,శుభ్రతపై రోజువారీగా ఫొటోలు తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చేసి సబ్మిట్ చేయాలని చెప్పారు.

.ఈ ప్రక్రియ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందనీ చెప్పారు.ఈ అంశంపై మజ్జివలస, చిట్టివలస (బాలురు) ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ పలు సలహాలు, సూచనలు ప్రధానోపాధ్యాయులు కు అందజేశారు. ఈ కార్యక్రమానికి డి .దాలయ్య బాబు, హేమ సుందర్ రిసోర్స్ పర్సన్ లు గా వ్యవహరించారు.

పార్లమెంటరీ వాణిజ్య స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ గా నియమితులైనవి.విజయ సాయిరెడ్డిని, వైఎస్ఆర్ పార్టీ విశాఖ జిల్లా బిసి సెల్ కార్యదర్శి మరియు ఏపీ స్టేట్ వైడ్ అక్కినేని ఫ్యామిలీ ఫ్యాన్స్ సేవా సమితి ప్రెసిడెంట్ బి.రాముయాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైను పనులు

అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురం గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైను పనులను వైసిపి నాయకులు కూండ్రపు రమణ కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ద్వారపురెడ్డి బాబ్జి, డి.అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి అమ్మాజీ, పంచాదర్ల చిన్న, గొలగాని అప్పారావు, బి.సోమునాయుడు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఎస్డీఐకి గ్రీన్ టెక్ ఫౌండషన్ పురస్కారం

విశాఖపట్నం : స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ కు ప్రతిష్టాత్మక గ్రీన్ టెక్ ఫౌండేషన్ పురస్కారం వరించింది. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో 2020 సంవత్స రానికి గాను 7వ సి.ఎస్.ఆర్ ఇండియా పురస్కారాన్ని "ఉపాధి పెంపొందించే వృత్తి విద్యా నైపుణ్య శిక్షణ"కు గాను ఎస్డీఐని విజేతగా ప్రకటించి విర్చ్యువల్ పద్ధతిలో ట్రోఫీని అందజేశారు.

అల్లు స్టూడియోస్.. మీ ఆశీర్వాదం కావాలి : బన్ని

హైదరాబాద్: సునిశిత హాస్యం, తన హావభావాలతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన హాస్యనటుడు అల్లు రామలింగయ్య. ఎన్టీఆర్, ఏయన్నార్‌లతోనే కాదు, ఆ తర్వాతి తరం యువ హీరోలతోనూ ఆయన నటించారు. గురువారం అల్లు రామలింగయ్య 99వ జయంతి సందర్భంగా చిత్ర పరిశ్రమ ఆయన నటనను స్మరించుకుంటోంది. ఈ సందర్భంగా కథానాయకుడు అల్లు అర్జున్ ఓ ఆసక్తికర వార్తను వెల్లడించారు. త్వరలోనే 'అల్లు స్టూడియోస్'ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్టూడియోస్‌కు సంబంధించిన పనులను మొదలు పెట్టినట్లు తెలిపారు. హైదరాబాద్ గండిపేట సమీపంలో 10 ఎకరాల్లో అత్యాధునిక హంగులతో దీన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. 'మా తాతయ్య నట వారసత్వానికి గుర్తుగా ఆయన పేరుతో అల్లు స్టూడియోస్‌ను ప్రారంభించబోతున్నాం. దీన్ని ఆయనకు అంకితమిస్తాం. ఇందుకు సంబంధించిన పనులు మొదలు పెట్టాం. మాకు ఆశీస్సులు, శుభాకాంక్షలు కావాలి" అని అల్లు అర్జున్ అభిమానులను కోరారు. ఈ సందర్భంగా అల్లు రామలింగయ్యకు నివాళి అర్పిస్తూ దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లు అరవింద్, అల్లు అర్జున్, అల్లు శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

దివిస్ యాజమాన్యం మాస్కులు, శానిటైజర్, గ్లౌస్‌లు ఎంపీడీవో వెంకట రమణకు అందజేత

భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ లో ఉన్న దివిస్ యాజమాన్యం గురువారం స్థానిక ఎంపిడిఓ వెంకట రమణకు , కోవిడ్ రిలీఫ్ ఆక్టివిటీ స్ కి కోసం ఐదు వందల మాస్క్ లు, శానిటైజర్‌లు, గ్లౌస్ లు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఈ ఓపిఆర్ అండ్ఆర్ డి అప్పలరాజు, ఆఫీస్ సూపరింటెండెంట్ సీతా రామయ్య, సెకరెట్రీ లు దివి స్ అధికారులు నరసింహారావు, బాలకృష్ణ, శ్రీనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు భారం కాదు..భవిష్యత్‌కు మార్గదర్శకులు

జనసేన నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త సూర్యచంద్ర

వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

నాతవరం : వృద్ధులు భారం కాదని భవిష్యత్‌కు నిలువెత్తు మార్గదర్శకులని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం నాతవరం మండల మాధవనగరం గ్రామంలో సూర్యచంద్ర ఆధ్వర్యంలో గ్రామంలోని వృద్ధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పెద్దలను గౌరవించడం మన సాంప్రదాయమన్నారు. జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులను సత్కరించడం జరిగిందన్నారు. అలాగే వారి జీవితాలలో చూసినటువంటి అనుభవ పాఠాల్ని తర్వాత తరం వారు ఆచరించగలిగితే మన సంస్కృతి సంప్రదాయం కాపాడిన వారవుతారన్నారు. మన సమాజంలో ప్రస్తుతం వృద్ధులను పల్లెలలో వదిలేసి ఆ కుటుంబ సభ్యులు జీవనోపాధి కోసం పట్టణాలు తరలిపోతున్నారన్నారు. దీంతో వృద్ధుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుందన్నారు. ఇలాంటి వృద్ధుల కోసం ప్రతి గ్రామంలో వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేసేలా ప్రస్తుత ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఇప్పటికీ కొంతమంది వృద్ధులకు పెన్షన్ కూడా అందని పరిస్థితి ఉందన్నారు. వృద్ధులకు సంబంధించిన వారు పట్టణాల్లో ఉండటం వల్ల వారి రేషన్ కార్డులో ఈ వృద్ధులు ఉండటం వల్ల వీరికి ఆహార భద్రత కూడా లేదన్నారు. ఇలాంటి వారికి ఆసరా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల జనసేన యువత అధ్యక్షులు బైన మురళీ, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు లాలం వెంకట రమణారావు, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు పేరూరి రాయుడు, మండల బిజెపి ఉపాధ్యక్షులు పోలిశెట్టి సూరిబాబు, మండల యువ మోర్చా అధ్యక్షులు గవిరెడ్డి త్రినాథ్, మండల యువమోర్చా మాజీ అధ్యక్షులు తానారి శ్రీనివాస్, నాయకులు ప్రసాద్, మంగళా భాస్కర్, ఎస్.ప్రసాద్, ఎం.శ్రీను, సిహెచ్.దొర బాబు, సిహెచ్.శ్రీనివాస్, ఎం.హరి, సతీష్, జి.శివ, కె.దొరబాబు, బిజెపి యువ నాయకులు కళ్లెం పూడి శ్రీనివాస్, నంబూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమం

భీమునిపట్నం : వైఎస్సార్ చేయూత ద్వారా కిరాణా షాపులు నిర్వహిస్తున్న షాపు యజమానులతో గురువారం. మండల సమాఖ్య లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న ఐటిసి,హెచ్ సిఎల్, పి అండ్ జీ కోఆర్డినేటర్ లతో వారు ఏఏ ఉత్పత్తులు ఎంత రేటుకు అందజేస్తారనే విషయంపై అవగాహన కల్పించారు.ఈ కంపెనీ వారు నేరుగా షాపుల వద్దకు వెళ్ళిసరుకులు అందజేస్తారని చెప్పారు. షాపు యజమానులు కు వైఎస్సార్ చేయూత ద్వారా అందిన రూ. 18,750 తో పాటు సభ్యులు కు బ్యాంకు నుంచి లోన్,స్త్రీ నిధి నుంచి రూ.56,250 లోన్ ఇప్పించి ఒకొక్క కుటుంబంనకు నెలకు ఆదాయం రూ.10,000 వచ్చినట్లు చేయడం జరుగుతుందనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకట రమణ,ఏరియా కోఆర్డినేటర్(డిఆర్ డిఏ) వైదేహి,ఎపిఎం బి. రంగారావు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయానికి వచ్చే విరాళాల్లో 90 శాతం నిధులు ఆలయ అభివృద్ధికే

- వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయం దేవదాయ శాఖకు అప్పగించడంలో అపోహాలు వద్దు
- వైభవ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎంపీ విజయసాయిరెడ్డి

మురళీనగర్ : ఆలయానికి వచ్చే విరాళాల్లో 90 శాతం నిదులు ఆలయ అభివృద్ధికే కేటాయించడం జరుగుతోందని రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి తెలిజేశారు. ఉత్తర నియోజక వర్గం పరిథి ఎన్ .జి.జి.ఓ.ఎస్ కోలని వద్ద నున్న వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువై వున్న స్వామి వారిని రాజ్య సభ సభ్యుడు విజయసాయిరెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈమేరకు ఆలయ నిర్వహకులు ఆయనకి గజ మాల తో సత్కరించారు. ఇటీవలే అలయాన్ని దేవదాయ శాఖ అదికారులు స్వాదీనం చేసుకోనున్న నేపథ్యంలో అపోహలొద్దని సూచించారు. అలయానికి వచ్చే ఆదాయంలో 90 శాతం ఆలయానికే కెటాయించడం జరుగుతుందని మిగిత 10 శాతం లో 8 శాతం ధూప , దీప నైవేద్యాలకు వెచ్చించడం జరుగుతుందన్నారు. అదే విదంగా ఆలయంలో విదులు నిర్వహిస్తున్న అర్చకులు ఉద్యోగులు దేవదాయ శాఖ పరిది లోకి వస్తారని స్పష్టం చేసారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులను ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా పరిగణింపబడతారని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ.బండారు ప్రసాద్ ఎ.సి. శాంతికుమారి, విశాఖ ఎం.పి. ఎం .వి.వి సత్యనారయణ , జి.వి.యం.సి. జోన్-4 కమీషనర్ సింహాచలం, వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త కెకె .రాజు , మాజీ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు , తైనాల విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శులు చొక్కాకుల వెంకటరవు , సనపల చంద్రమౌళీ, రొంగళి జగన్నాధం, రూరల్ జిల్లా అధ్యక్షుడు శరగడం చిన్నాఅప్పలనాయుడు, టిడిపి నాయకులు గన్ని వీరన్నచౌదరి, బి.ఎన్.రాజు, మరియు ఉత్తర నియోజకవర్గ వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థులు, పలు అనుబంధ సంఘల ప్రతినిధులు, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గున్నారు.

పార్లమెంటరీ వాణిజ్య శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా రెండోసారి నియమితులైన ఎంపీ (రాజ్యసభ) విజయ సాయి రెడ్డి విశాఖపట్నం పర్యటనలో భాగంగా మురళి నగర్ శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం ఎంపీ విజయసాయి రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలుసుకుని భారీ గజమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేస్తూ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీ నంబాల రాజేష్ (పెద్ద), వైయస్ఆర్‌సిపి నర్సీపట్నం నియోజకవర్గ సోషల్‌మిడియా ఇన్‌ఛార్జ్ పృధ్వి చిత్రంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే.రాజు తదితరులు ఉన్నారు.

విశాఖ పర్యటనలో ఉన్న రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డికి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా జగద్గురు శ్రీ కృష్ణ పరమాత్మ ప్రబోధించిన "భగవద్గీత" డిజిటల్ త్రీడీ ప్రత్యేక శీర్షిక ను రాజ్యసభ సభ్యులు వి విజయసాయిరెడ్డికి అందజేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీ నంబాల రాజేష్ (పెద్ద).

పార్లమెంటరీ వాణిజ్య శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా రెండోసారి నియమితులైన రాజ్యసభ సభ్యులు వి. విజయ సాయి రెడ్డి విశాఖ పర్యటనలో భాగంగా మురళి నగర్ శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం

బ్రాహ్మణుల కులవృత్తి ముమ్మాటికీ పౌరోహిత్యమే

- పురోహితుల కోసం నేను నిలబడతా
- మీరంతా సంస్కారవంతంగా ఉండండి
- అర్చకుల వేతనాలను పెంచేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది
- కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా జాప్యమవుతోంది
- బ్రహ్మయజ్ఞం స్మార్త సభలో స్వామి స్వరూపానందేంద్ర

విశాఖపట్నం : బ్రాహ్మణుల కుల వృత్తి ముమ్మాటికి పౌరోహిత్యమే అన్నారు విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి. బ్రాహ్మణుల కుల వృత్తిగా పౌరోహిత్యాన్ని గుర్తించాలని సూచించారు స్వామీజీ. విశాఖ శ్రీ శారదాపీఠంలో గురువారం ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య నిర్వహించిన బ్రహ్మయజ్ఞం స్మార్త సభకు ఉత్తర పీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్రే సరస్వతీ స్వామితో కలిసి స్వామీజీ హాజరయ్యారు. ఈ సభలో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన పురోహిత ప్రముఖులు పాల్గొన్నారు. సభనుద్దేశించి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి మాట్లాడుతూ భారతావనిలో సర్వోన్నతమైన కులం బ్రాహ్మణ కులం మాత్రమేనని స్పష్టం చేసారు. అయితే అర్చకులు, వేద పండితుల జీవితాలు గాలిపటాల్లా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పురోహితులకు ఏదైనా జరిగితే ఆ కుటుంబాలను ఎలా రక్షించాలన్నదే తన ఆలోచనగా ఉందని చెప్పారు స్వామీజీ. వేద పండితులకు భృతి పెంచడానికి, అర్చకులకు వంశపారంపర్య హక్కులు సాధించడానికి విశాఖ శారదాపీఠం కృషి చేసిందని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం అర్చకులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని భావిస్తోందన్నారు. బ్రాహ్మణులకు ముందుండి నిలబడాలన్నదే విశాఖ శ్రీ శారదాపీఠం లక్ష్యమని స్పష్టం చేశారు. అర్చకుల వేతనాలను 15 వేల రూపాయలకు పెంచేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అయితే కొంతమంది అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల అది ఆలస్యమవుతోందని శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి తెలిపారు. పురోహితుల శాశ్వత సంక్షేమం కోసం ఎవరూ ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పురోహితులకు పాలకులు అండగా నిలబడాలని, అటువంటి ఉద్యమంలో తొలి అడుగు విశాఖ శ్రీ శారదాపీఠమే వేస్తుందని స్పష్టం చేశారు స్వామీజీ. వచ్చే ఏడాది విశాఖ వేదికగా అర్చకులు, పురోహితులు, వేద పండితులతో భారీ సదస్సును విశాఖ శ్రీ శారదాపీఠం నిర్వహిస్తుందని వెల్లడించారు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి. ఉత్తర పీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి మాట్లాడుతూ జనావళి తల పెట్టే ఏ సంకల్పానికైనా ముందుండేది పురోహితులేనన్నారు. ధర్మాన్ని పరిరక్షించడంతో పాటు హైందవ జాతిని జాగృతం చేస్తున్న ఘనత బ్రాహ్మణులదేనని ప్రశంసించారు. ప్రసంగం అనంతరం ఏపీ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య వెబ్సైట్ ద్వారా చేపట్టనున్న పురోహిత కుటుంబ సర్వేను పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ప్రారంభించారు. పురోహితుల జీవన శైలికి దర్పణం పట్టేలా చిత్రీకరించిన మార్గదర్శకులు సినిమా టీజర్ ను విడుదల చేశారు. అలాగే ఆట గదరా శివ లఘుచిత్రం నిర్మాత వీరంకి కాశిని స్వామీజీ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య వెబ్సైట్ నిర్వాహకులు చరణ్, చక్రపాణిలను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే వేదికపై దారముక్కల వారి పంచాంగాన్ని ఉత్తర పీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు ఈమని రామచంద్ర సోమయాజులు, యామిజాల నరసింహమూర్తి, పాదిల నారాయణమూర్తి, నాగాభట్ల సుబ్రహ్మణ్యం, బంకుపల్లి అంజనీ కుమార్, తెన్నేటి సునీల్ శర్మ, నాగాభట్ల రవి, మైదుగోళం శ్రీనివాసరావు, రామడుగు రామకృష్ణ, పురాణం శేషు, అంపోలు ఉమా మహేశ్వర శర్మ, పెంటా శ్రీధర్, మేడూరి సంతోష్, బ్రాహ్మణ సంఘాల నాయకులు సత్యవాడ దుర్గా ప్రసాద్, కోనూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విజయసాయి రెడ్డికి అభినందనలు తెలిపిన రెయ్యి వెంకటరమణ.....

వరసగా రెండవ సారి భారతదేశ పార్లమెంటరీ వాణిజ్య కమిటీ చైర్ పర్సన్ నియమితులైన రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి కి విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు 51 వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించి పుష్ప గుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

గీతం రిజిస్ట్రార్‌గా గుణశేఖరన్ బాధ్యతల స్వీకరణ

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఐఐటి భువనేశ్వర్ పూర్వ రిజిస్ట్రార్, ప్రముఖ భాషా నిపుణుడు డాక్టర్ డి.గుణశేఖరన్ నియమితులయ్యారు. హైదరాబాద్ విశ్వవిద్యా లయం నుంచి లింగ్విస్టిక్స్‌లో పి.హెచ్.డి అవార్డును అందుకున్న డాక్టర్ గుణశేఖరన్ ఖరగ్‌పూర్ ఐఐటిలో 20 సంవత్సరాలు పాటు పనిచేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాలతో పాటు పలు ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో సహితం రిజిస్ట్రార్‌గా సేవలు అందించారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నియమించిన పరిపాలనా సంస్కరణల కమిటీ సభ్యుడి గా సహితం వ్యవహరించారు.

ఇప్పటి వరకు గీతం రిజిస్ట్రార్ గా వ్యవహరించిన ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ నుంచి గురువారం నూతన రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ బాద్యతలు స్వీకరించారు. నూతన రిజిస్ట్రార్ డాక్టర్ గుణశేఖరన్‌ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.వి.రావు తదితరులు అభినందించారు. పూర్వపు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీని సన్మానించారు.

జన్మదిన శుభాకాంక్షలు

తన కలం ద్వారా ప్రజారోగ్య రక్షణకై న్యాయపోరాటాలు, ఆహార కల్తీ, పండ్లపై కార్బైడ్ ఉపయోగించడం, కూరగాయలలో రసాయనాల వినియోగం, పోర్టు కాలుష్యం, వాహన కాలుష్యంలపై రాజీలేని న్యాయపోరాటాలు చేస్తూ, Live, Let Live అనే మానవత్వ నినాదంతో ప్రజాజీవనంలో ఉండే మంచిమనిషి, నిరాడంబరుడు, మేధావి, మా ఐ.ఎం. అహమ్మద్ గారు నిండు నూరేళ్లు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండి ఎన్నో మంచి పనులు చేయాలని ఆ అల్లాని ప్రార్థిస్తూ.... మీ

I.M. AHMED
PGDM(IIAM), PGDTM., M.A. B.L.
Advocate, Cell: 9848489020
Chamber Syndicate Bank Building, China Waltair

కుటుంబసభ్యులు, బంధుమిత్రులు
జూనియర్ న్యాయవాదులు మరియు
కార్యాలయ సిబ్బంది

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com